IYYALATELANGANA

# ఇయ్యాల తెలంగాణ

మన భాష – మన యాస

iyyalatelangana.com facebook.com/iyyalatelangana twitter.com/iyyalatelangana printerest./iyyalatelangana

హైదరాబాద్ బుధవారం 17-12-2025 సంపుటి :10 సంచిక :172 పేజీలు 8 వెల. రూ॥ 4 /-


## బుగ్గపాడులో మౌలిక వసతులు పూర్తి చేయండి: ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్ డిసెంబర్ 16.ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని బుగ్గపాడు పారిశ్రామికవాడలో మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన మంగళవారం నాడు టిజిఐఐసి అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్ కూడా పాల్గొన్నారు. బుగ్గపాడులోని 200 ఎకరాల్లో మెగా ఫుడ్ పార్కు, తెలంగాణా ఫుడ్ ప్రాసెసింగ్ జోన్,



ఎంఎస్ ఎంఇ జోన్ లను టిజిఐఐసి ఏర్పాటు చేసింది. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి పెట్టుబడిదారులు ముందుకొస్తున్నందున త్వరితగతిన ఏర్పాట్లన్నీ పూర్తిచేయాలని శ్రీధర్ బాబు సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్ పార్కులో జనవరిలో పరిశ్రమల నిర్మాణాలు మొదలయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు. మెగా ఫుడ్ పార్కుకు కేటాయించిన 60 ఎకరాల్లో యూనిట్ల నిర్మాణాలను ప్రారంభించేలా భూకేటాయింపులు పొందిన వారిని కోరాలని తెలిపారు. తెలంగాణా ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ ను 80 ఎకరాలు, ఎంఎస్ ఎంఇ జోన్ ను 60 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ లో కొత్తగా వ్యవసాయ, అక్వారంగ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ఇన్వెస్టర్లు ఆసక్తి చూపిస్తున్నారు. సమావేశంలో టిజిఐఐసి ఎండి శశాంక, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, డైరెక్టర్ (ఇన్ వెస్ట్ మెంట్స్) మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం

హైదరాబాద్,డిసెంబర్16:గ్రామ స్థాయిలో కార్యకర్తల పోరాటం అద్భుతమైనది కాంగ్రెస్ ప్రజా పాలనను రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున దీవిస్తున్నారు విజన్ డాక్యుమెంట్ తో రాష్ట్రానికి భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులు 2047 నాటికి 1.39 లక్షల మెగావాట్ల విద్యుత్తు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాందేశంలో అతి ఎక్కువ తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు మధిర నియోజకవర్గంలో సర్పంచుల అభినందన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పటికే 85 శాతం స్థానాలు గెలుచుకుని కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని, ఇందిరమ్మ ప్రజా పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున దీవించి కాంగ్రెస్ నేతలను పెద్ద ఎత్తున గెలిపిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన మధిర నియోజకవర్గ కేంద్రంలో తాజాగా గెలిచిన సర్పంచుల అభినందన సభలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున స్థానాలు గెలుచుకొని విజయ దుందిబించి మోగించి చరిత్ర సృష్టించారని, పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా అత్యంత ప్రజాసామిక పద్ధతిలో జరుగుతున్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫలితాలు హర్షించదగిన రీతిలో వెల్లడి అయ్యాయని డిప్యూటీ సీఎం అన్నారు. ఎవరు సర్పంచులుగా గెలిచిన ప్రభుత్వం తరఫున న్యాయం చేస్తాం



నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు సమానంగా అభివృద్ధి చేస్తాం అని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ విజయ దుందుభి లో కాంగ్రెస్ కార్యకర్తల కృషి పోరాటం అద్భుతమైనదని అన్నారు. మొదటి విడతలో చేపట్టిన నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు, ప్రతి ఇంటికి ఐదు లక్షలు ఖర్చు చేస్తున్న తీరు, రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వారి పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 8,600 కోట్లు ఆర్టీసీకి చెల్లించిందని డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉండగా అందులో 93 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ఇందుకు గాను ప్రభుత్వం 13,500 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 85% మంది 20 యూనిట్ల కింద ఉచిత విద్యుత్ కింద ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలకు ఇంటింటికి వెళ్లి చీరలు పంపిణీ చేస్తున్నామని వివరించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నాం అన్నారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని తెలిపారు. దేశంలోనే అతి ఎక్కువ తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సాధించిందని అభివృద్ధి చెందిన గుజరాత్ లాంటి రాష్ట్రాలు కూడా తెలంగాణ లతో పోటీపడే పరిస్థితి లేదని డిప్యూటీ సీఎం అన్నారు. ఎక్కడ నదులకు ఆనకట్టలు కట్టాలి, ఏ ప్రాంతంలో రోడ్లు వేయాలి ఏ ప్రాంతంలో బుల్లెట్ ట్రైన్లు నడపాలి పరిశ్రమలు, విద్యాసంస్థలు, ఫార్మా, ఐటీ పార్కులు ఎక్కడ నెలకొల్పాలు అనేది విజన్ డాక్యుమెంట్ 2047లో వివరించామని డిప్యూటీ సీఎం తెలిపారు. 2017 కల్లా త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమిని సాధించబోతున్నాం అందులో భాగంగా 1.39 లక్షల మెగావాట్ల విద్యుత్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం, ఎలా అందించబోతున్నామో ఈజన్ డాక్యుమెంట్లో వివరించామని డిప్యూటీ సీఎం తెలిపారు. విజన్ డాక్యుమెంట్ విడుదల చేసిన గంటల వ్యవధిలోనే 5.75 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తరలివచ్చాయి, భవిష్యత్తులో రాష్ట్రంలోకి పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలి రానున్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు.

## ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం-మంత్రి పొన్నం



హైదరాబాద్,కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుంది. ఉపాధి హామీ చట్టం పేరు మార్చి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తున్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి ఉరి తాడు పెనుతున్నాడని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఉపాధి హామీ చట్టంలో మీరు తెస్తున్న సంస్కరణలు గొప్పవి అయితే రాష్ట్ర ప్రభుత్వాలతో ఎందుకు చర్చించలెదు . పార్లమెంట్ లో హడావిడిగా బిల్లులు ఎందుకు తెస్తున్నారు. తక్షణమే బిల్లులు ఉపసంహరించుకోవాలి. ఇప్పటికే ఉపాధి హామీ కి కుంటిసాకులు చెప్తూ నిధుల్లో కోతలు విధిస్తున్నారు. గాంధీ పేరు మార్చి .. గాంధీని అవమాన పరుస్తున్నారు..ఇప్పటికే మీకు గాడ్సే వారసులుగా పేరు ఉందని అన్నారు.కరోనా సమయంలో దేశ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ ఉపాధి కల్పించింది. ఉపాధి హామీ కాంగ్రెస్ పార్టీ బ్రెయిన్ చైల్డ్ కాబట్టి దానిని చంపే కుట్ర జరుగుతుంది. ఒక చట్టాన్ని మార్పు చేర్పులు చేస్తున్నప్పుడు రాష్ట్రాలతో చర్చించాలి కదా. . వారి అభిప్రాయాలు తీసుకోవాలి కదా. కాంగ్రెస్ పార్టీ నికిల్ దేయ్,అరుణ రాయ్ , హరగోపాల్ ,శాంత సిన్హా లాంటి మేధావులతో చర్చించి ఉపాధి హామీ నీ తీసుకొచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ ద్వారా ఉపాధి దొరుకుతుంది కానీ పట్టణ ప్రాంతాల్లో ఇబ్బంది అవుతుంది ఇక్కడ కూడా ఉపాధి హామీ తీసుకొస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు కదా. ఇప్పుడు పట్టణ పేదరికం పోగొట్టడానికి ఉపాధి హామీ తెచ్చే బదులు ఉన్న ఉపాధి హామీ తొలగించే ప్రయతం చేస్తుంది. దాని స్ఫూర్తిని ,ఆత్మను చంపే కుట్ర చేస్తుంది. రాష్ట్రాలకు న్యాయబద్ధంగా , చట్టబద్ధంగా రావాల్సిన నిధులు విడుదల చేయకుండా కేంద్ర ప్రభుత్వం తన అవసరాల కోసం వాడుకుంటుంది. సెస్ ల పేరుతో దోచుకుంటుంది.. 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు మోయాలని రాష్ట్ర ప్రభుత్వ ల మీద భారం మోపుతోంది. ఇప్పటికే జీఎస్టీ సెంట్రలైజ్ మీద రాష్ట్రాలకు స్వేచ లేకుండా పోయింది.ఫెడరల్ స్ఫూర్తిని చంపే ప్రయత్నం చేస్తుంది. దీనిని అడ్డుకుంటాం..పోరాటాలు చేస్తాం..తక్షణమే ఉపాధి హామీ బిల్లులు వెన్నక్కి తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం పేదల పొట్టలు గొట్టే ప్రయత్నం చేస్తుంది. పథకం పేరులో నుంచి గాంధీజీ పేరును తొలగించడం దుర్మార్గం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి గాంధీ పేరుతో ఉపాధి హామీ పథకాన్ని పట్టణాల్లో సైతం మరింత విస్తరిస్తామని అన్నారు.

## ప్రధాని మోదీతో భేటీ విషయాలను లీక్ చేసిందెవరు.. కిషన్‌రెడ్డి ఫైర్

ఢిల్లీ, డిసెంబరు16: ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ఇటీవల తెలంగాణ బీజేపీ నేతలు సమావేశం అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో నేతలకు పలు కీలక అంశాలపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు. అయితే ఈ భేటీలో ప్రస్తావించిన విషయాలు బయటకు వచ్చాయి. ఈ విషయంపై ఢిల్లీ వేదికగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తెలంగాణ బీజేపీ ఎంపీల సమావేశంపై వచ్చిన లీకులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీతో చర్చించిన విషయాలు బయటకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఎవరో కావాలనే ఈ విషయాలను లీకు చేశారని ఫైర్ అయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను బయటకు చెప్పొద్దని మోదీ చెప్పారని గుర్తుచేశారు కిషన్‌రెడ్డి.కానీ మీటింగ్‌లో జరిగిన విషయాలను బయటకు ఎవరు ఎందుకు చెప్పారని మండిపడ్డారు. వారెవరో చెబితే వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాని మోదీ మీటింగ్‌లో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని మాత్రమే చెప్పారని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీని మరింతగా బలోపేతం చేయాలని మోదీ కోరారని అన్నారు. దక్షిణాది నుంచి ఇప్పటివరకు ఇద్దరు ఉపరాష్ట్రపతులు అయ్యారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు.ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రధాని మోదీపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. ఆయన అనైతికంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ స్థాయిని తగ్గించేలా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ విపక్ష నేతగా ఉండటం దురదృష్టకరమని కిషన్‌రెడ్డి విమర్శించారు.



## తెలంగాణలో వక్ఫ్ భూములపై దృష్టి పెట్టాం:మంత్రి అజారుద్దీన్

హైదరాబాద్, డిసెంబరు16 : తెలంగాణలో వక్ఫ్ భూములపై దృష్టి పెట్టామని తెలంగాణ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ వ్యాఖ్యానించారు. ప్రత్యేకంగా ఉమ్మీద్ పోర్టల్ ఏర్పాటు చేస్తున్నామని.. ఇందుకోసం కొంత సమయం పడుతుందని పేర్కొన్నారు. ఉమ్మీద్ పోర్టల్‌లో గత 10 రోజులుగా టెక్నికల్ ఎర్రర్ ఏర్పడిందని చెప్పుకొచ్చారు మంత్రి అజారుద్దీన్.వక్ఫ్ భూముల ఎన్‌రోల్‌మెంట్‌కు కొంత సమయం పడుతుందని తెలిపారు. తప్పుడు పత్రాలతో



భూములను అప్‌లోడ్ చేస్తే రిజెక్ట్ అవుతాయని వివరించారు. సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మొత్తం 63,180 ఎకరాల ఆస్తులు ఉన్నాయని తెలిపారు. వీటిలో 46 వేల ఎకరాల భూములు పోర్టల్‌లో నమోదు కాలేదని చెప్పుకొచ్చారు. 16,700 ఎకరాల భూములు పోర్టల్‌లో ఎక్కించారని వెల్లడించారు మంత్రి అజారుద్దీన్.పోర్టల్‌లో భూముల వివరాలు నమోదు చేయడానికి మరికొంత సమయం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశామని వివరించారు. గురుకులాల్లో ఫుడ్ ఫైయిజనింగ్ విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకులాల్లో ఫుడ్ ఫాయిజన్ ఘటన దురదృష్టకరమని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో తమ ప్రభుత్వం విచారణకు అదేశించిందని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు మంత్రి అజారుద్దీన్.విద్యార్థులకు పెట్టె భోజనం 30 నిమిషాల ముందు అక్కడ అధికారులు, సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించామని అన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. వక్ఫ్ భూముల అంశంపై చర్చించామని తెలిపారు. భూముల పరిరక్షణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకొచ్చారు మంత్రి అజారుద్దీన్.ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు కేంద్ర ప్రభుత్వ పెద్దలకు లేఖలు రాశామని ప్రస్తావించారు. వక్ఫ్ భూముల రిజిస్ట్రేషన్ కోసం యాప్ సరిగ్గా పనిచేయడం లేదని అన్నారు. రాబోయే బడ్జెట్‌లో మైనార్టీల కోసం కొంత బడ్జెట్‌ను పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మైనార్టీ గురుకుల పాఠశాలలపై తప్పుడు కథనాలు సరికాదని చెప్పుకొచ్చారు. గురుకులాల్లో కేవలం 40 పోస్టులు మాత్రమే ఖాళీలు ఉన్నాయని మంత్రి అజారుద్దీన్ పేర్కొన్నారు.

## శ్రీ సరస్వతీ విద్యా మందిరాల ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి : పూర్వ విద్యార్థి భుజేందర్ బాబు

హైదరాబాద్, డిసెంబర్ 16 (ఇయ్యాల తెలంగాణ) : శ్రీ సరస్వతీ శిశు మందిరాల ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ శిక్షణ కేంద్రాలను విద్యాపీఠం ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని విద్యాపీఠం ప్రబంధ కారిణి బృందానికి పూర్వ విద్యార్థి కాశపాగ భుజెందర్ బాబు కోరారు. ఇటీవల కందికల్ గేట్ చిత్రగుప్త దేవాలయంలోని శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల, హితైషుల మహా సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ప్రబంద కారిణి బృందానికి తన విన్నపాన్ని తెలియ జేశారు. క్షేత్ర స్థాయిలో విలువలతో కూడిన విద్యను అందిస్తున్న సరస్వతీ విద్యా మందిరాలు, పై చదువులకు కూడా ప్రోత్సాహం అందించాలని అభ్యర్థించారు. డిగ్రీ, పీజీ స్థాయిలో విద్యా అవసరాలు కల్పించాలని విదేశాల మోజులో భారతీయ విద్య అభాసుల పాలు కాకుండా శిశుమందిరాలు ప్రోత్సహించాలని భుజేందర్ బాబు విద్యా పీఠం ప్రబంధ కారిణి బృందానికి విన్నవించారు. ఇంకా ఇతర పూర్వ విద్యార్థులు కూడా ఉన్నత విద్యకు సహకారం అందించాలని విద్య పీఠం బృందాన్ని కోరారు.



IYYALATELANGANA
ఇయ్యాల తెలంగాణ
మన భాష – మన యాస

## సంపాదకీయం

## జెన్ జెడ్ యుద్ధ భేరీ.. ఇప్పటికే 9 దేశాలు ఖతం

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జెన్ జెడ్ ట్రెండ్ మార్మోగుతోంది. 1995 నుంచి 2012 మధ్య జన్మించిన పిల్లలనే జనరేషన్ జెడ్ అని పిలుస్తుంటారు. ప్రస్తుతం ఎక్కడ చూసిన డిజిటల్ విప్లవం, అధునాతన స్మార్ట్ ఫోన్ లు, ఇంటర్నెట్, ఏఐ యుగంలో వీళ్లు జన్మించారు. ఈ తరంలో జన్మించినవారు అంతకుముందు తరాలవారి వ్యవహారశైలికి భిన్నంగా ఉంటున్నారు. తమపై ప్రభుత్వాలు ఆంక్షలు విధించడాన్ని జెన్ జెడ్ అసలు అంగీకరించడం లేదుబల్గేరియాలో నెలకొన్న రాజకీయ సంక్షోభం తీవ్ర స్థాయికి చేరుకుంది. ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో పెరిగిన అవినీతి ఆరోపణలు, దేశవ్యాప్త నిరసనల కారణంగా ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్ నేతృత్వంలోని మైనారిటీ ప్రభుత్వం రాజీనామా చేసింది. జెన్–జీ దెబ్బకు మరో ప్రభుత్వం కూలిపోయింది. బల్గేరియా ప్రభుత్వం 2026 ముసాయిదా బడ్జెట్‌ను రూపొందించింది. ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ఈ బడ్జెట్‌ని రూపొందించారని యువత రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేశారు. దీంతో ప్రభుత్వం వెంటనే ముసాయిదా బడ్జెట్‌ను ఉపసంహరించుకున్నప్పటికీ.. యువత ఆందోళనలు విరమించలేదు. ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాకముందే.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షం అవిశ్వాస తీర్మానం చేపట్టాలని నిర్ణయించింది. అవిశ్వాస తీర్మానం పార్లమెంట్‌లో ఓటింగ్‌కు రాకముందే.. తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు బల్గేరియా ప్రధాని ప్రకటించారు.ప్రతిపక్షం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై పార్లమెంట్‌లో ఓటింగ్ జరగడానికి ముందే.. నిరసనకారుల గళాన్ని గౌరవిస్తూ రాజీనామా చేస్తున్నట్లు ప్రధాని ప్రకటించారు. ముఖ్యంగా జనవరి 1న బల్గేరియా యూరోజోన్‌లో చేరేందుకు కేవలం 20 రోజులు మాత్రమే ఉన్న కీలక తరుణంలో ఈ నిర్ణయం తీసుకోవడం దేశ రాజకీయాల్లో అనూహ్య మలుపుగా మారింది. బల్గేరియాలో జెన్ జెడ్ సాగించిన అవినీతి వ్యతిరేక ఆందోళనల ధాటికి ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం పతనమైంది. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కూడా పూర్తి కాకముందే.. తమ ప్రభుత్వం రాజీనామా చేస్తున్నట్లు ప్రధాని గురువారం ప్రకటించారు. పార్లమెంట్‌లో ప్రతిపక్షం ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరగడానికి కొద్దిసేపటి ముందే ఆయన ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించారు.బల్గేరియాలో అవినీతికి వ్యతిరేకంగా వేలాది మంది యువజనులు బుధవారం దేశవ్యాప్తంగా భారీ ఆందోళనలు నిర్వహించారు. ఈ నిరసనలకు ప్రధాన కారణం ప్రభుత్వం రూపొందించిన 2026 ముసాయిదా బడ్జెట్. ఈ బడ్జెట్ అవినీతిని కప్పిపుచ్చేందుకు రూపొందించిందని యువతరం తీవ్రంగా మండిపడింది. ఈ ముసాయిదాపై ఆగ్రహించిన నిరసనకారులు రోడ్లపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం గత వారం ఈ ముసాయిదా బడ్జెట్‌ను ఉపసంహరించుకున్నప్పటికీ.. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు ఏ మాత్రం చల్లారలేదు. యువతరం అవినీతి, పాలన లోపాలపై నిరసన కొనసాగించడంతో.. జెలియాజ్‌కోవ్ ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడి తీవ్రమైందిప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపక్షం ప్రవేశ పెట్టడం, దేశవ్యాప్త నిరసనలతో ప్రజాగ్రహం పెరగడంతో ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్.. అధికార పార్టీ నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశం అనంతరం ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం రాజీనామా చేయడమే సరైన నిర్ణయమని ప్రకటిస్తూ.. గురువారం తన రాజీనామాను సమర్పించారు. ఈ పరిణామం బల్గేరియా రాజకీయాల్లో అస్థిరతకు దారి తీసింది. పూర్తిస్థాయి ప్రజాదరణ ఉన్న ప్రభుత్వం ఏడాది కూడా పూర్తి చేయకుండానే కూలిపోవడంతో.. దేశంలో ఆకస్మిక ఎన్నికలు అనివార్యం కానున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.2020లో బొయికో బోరిస్సోవ్ ప్రభుత్వాన్ని అవినీతి వ్యతిరేక నిరసనలు కూల్చినప్పటి నుంచి దేశంలో ఏడు ఎన్నికలు జరిగాయి. ఈసారి రాజీనామా చేయకముందు కూడా జెలియాజ్‌కోవ్ ప్రభుత్వం ఐదు అవిశ్వాస తీర్మానాలను ఎదుర్కొని గట్టెక్కింది. రాజీనామా తర్వాత కూడా మంత్రులు కొత్త మంత్రివర్గం ఎన్నికయ్యే వరకు తమ పాత్రలను కొనసాగిస్తారని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది.జెన్ జెడ్ ఆందోళనలు బంగ్లాదేశ్ లోనూ చెలరేగాయి. అక్కడ కూడా ప్రభుత్వం కుప్పకూలింది. తాజాగా యువత చేతిలో నేపాల్ బలైంది. ఇప్పుడు పెరూ దేశం కూడా జెన్ జెడ్ ఆందోళనల ధాటికి అట్టుడుకిపోతుంది. ఈ సంవత్సరంలో మొత్తం 8 దేశాల్లో జెన్ జెడ్ ఆందోళనలు చేపట్టింది. ఇండోనేషియాలో మొదలుపెట్టి ఇప్పుడు పెరూ వరకు వచ్చింది. సెప్టెంబర్ 27 న పెరూ రాజధాని లిమాలో వేలాదిమంది యువత రోడ్లపైకి వచ్చి ఆ దేశ అధ్యక్షుడు దినా బోలువార్టే కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ క్రమంలో పోలీసులు, నిరసనకారుల మధ్య ఉద్రిక్తమైన పరిస్థితులు నెలకున్నాయి. పోలీసులు టియర్ గ్యాస్ ను ప్రయోగించారు. లాఠీఛార్జీ చేశారు. అయితే పోలీసులపై నిరసనకారులు రాళ్లు రువ్వారు. పెన్షన్ సిస్టమ్ లో పలు మార్పులు చేసినందుకు ఈ ఆందోళనలు ప్రారంభమైనట్లు తెలుస్తోంది.

# కాంగ్రెస్ కు డేంజర్ బెల్స్



హైదరాబాద్, డిసెంబర్ 16, (న్యూస్ పల్స్) తెలంగాణ వ్యాప్తంగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు అధికార కాంగ్రెస్ పార్టీకి ఊరటను ఇస్తూనే, అంతర్లీనంగా తీవ్రమైన హెచ్చరికలను కూడా జారీ చేశాయి. ఇప్పటివరకూ వెలువడిన రెండు విడతల ఫలితాలను పరిశీలిస్తే, అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని కాంగ్రెస్ అగ్రస్థానంలో నిలిచిన మాట వాస్తవమే. కానీ, క్షేత్రస్థాయిలో చోటుచేసుకున్న పరిణామాలు, గణాంకాలను లోతుగా విశ్లేషిస్తే.. అధికార పార్టీ సాధించిన ఈ విజయం బలుపు కాదని, కేవలం వాపు మాత్రమేనన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.సాధారణంగా ఏ రాష్ట్రంలోనైనా అధికారంలో ఉన్న పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్ష విజయాలు దక్కడం పరిపాటి. అభివృద్ధి నిధులు, ప్రభుత్వ పథకాలు అధికార పార్టీ మద్దతుదారులకే అందుతాయన్న నమ్మకంతో గ్రామీణ ఓటర్లు అధికార పక్షం వైపు మొగ్గు చూపుతారు. ఈ కోణంలో చూస్తే కాంగ్రెస్ పార్టీ స్వీప్ చేయాల్సి ఉంది. కానీ, తాజా ఫలితాలు ఆ అంచనాలను తారుమారు చేశాయి. కాంగ్రెస్ పార్టీ సుమారు 50 శాతం స్థానాల్లో విజయం సాధిస్తే, ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ 40 శాతానికి పైగా స్థానాల్లో గెలుపొందడం గమనార్హం. కేవలం 10 శాతం ఓట్ల తేడా మాత్రమే ఉండటం అధికార పార్టీ డొల్లతనాన్ని బయటపెడుతోంది. కాంగ్రెస్ విజయం వెనుక ఆ పార్టీ సంస్థాగత బలం కంటే, 'అధికారంలో ఉన్నాం' అన్న సానుకూలత మాత్రమే ఎక్కువగా పనిచేసిందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలో లేకపోయి ఉంటే, ఈ ఫలితాలు పూర్తిగా భిన్నంగా ఉండేవని అంచనా వేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలు మిగిల్చిన అతిపెద్ద ఆందోళన.. మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరు. రాష్ట్రంలో చక్రం తిప్పుతున్నామని భావిస్తున్న పలువురు మంత్రులు, కీలక ఎమ్మెల్యేల సొంత గ్రామాలు, సొంత నియోజకవర్గాల్లోనే కాంగ్రెస్ మద్దతుదారులు ఓటమి పాలయ్యారు. అధికార పార్టీ నేతలు తమ సొంత గడ్డపైనే పట్టు కోల్పోవడం, అక్కడ బీఆర్ఎస్ మద్దతుదారులు జెండా ఎగురవేయడం కాంగ్రెస్ అధిష్టానానికి మింగుడుపడని విషయం. ఇది కేవలం ఓటమి మాత్రమే కాదు, క్షేత్రస్థాయిలో నాయకత్వంపై ప్రజల్లో ఉన్న అసంతృప్తికి నిదర్శనం. నేతల అతి విశ్వాసం, గ్రూపు తగాదాలు, క్షేత్రస్థాయి కార్యకర్తలను విస్మరించడం వంటి కారణాలే ఈ ఫలితాలకు దారితీశాయని స్పష్టమవుతోంది.అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఓటముల తర్వాత డీలా పడ్డ బీఆర్ఎస్ శ్రేణులకు ఈ పంచాయతీ ఎన్నికలు టానిక్‌లా పనిచేశాయి. ప్రతిపక్షంలో ఉండి, అధికార పార్టీని ఎదుర్కొని మరీ 40 శాతానికి పైగా స్థానాలను దక్కించుకోవడం ఆషామాషీ విషయం కాదు. గ్రామీణ స్థాయి క్యాడర్ బీఆర్ఎస్‌కు ఇంకా బలంగానే ఉందని ఈ ఫలితాలు రుజువు చేశాయి. కాంగ్రెస్ వైఫల్యాలను, ప్రభుత్వ వ్యతిరేకతను ఓట్లుగా మలుచుకోవడంలో బీఆర్ఎస్ స్థానిక నాయకత్వం సఫలమైంది.ఈ ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి కచ్చితంగా ఒక మేలుకొలుపు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటుతున్నా, క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టతపై దృష్టి సారించకపోవడం, నేతల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికిప్పుడు జనం ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకతతో లేకపోయినా, ఈ ఫలితాలు మాత్రం భవిష్యత్తు రాజకీయాలకు ప్రమాద ఘంటికలే. ముఖ్యంగా స్థానిక సంస్థల్లో ప్రతిపక్షం బలంగా ఉంటే, అది ప్రభుత్వ పథకాల అమలులోనూ, వచ్చే ఎన్నికల్లోనూ అధికార పార్టీకి పెద్ద తలనొప్పిగా మారుతుందిమొత్తానికి, కాంగ్రెస్ సాధించిన ఈ విజయం అంకెల గారడీలో గొప్పగా కనిపించవచ్చు కానీ, వాస్తవంలో అది నిలకడ లేని విజయమని, పార్టీ ఇప్పటికైనా లోపాలను సరిదిద్దుకోకపోతే రానున్న రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.


## 2036 నాటికి పిల్లలు, వృద్ధులు సమానం

హైదరాబాద్, డిసెంబర్ 16, (న్యూస్ పల్స్)ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, జాతీయ జనాభా కమిషన్ 'జనాభా అంచనా నివేదిక 2011-2036'లో నమోదు చేసినన ఆయుర్దాయం పెరుగుదల గురించి ఆసక్తిక విషయాలు వెల్లడయ్యాయి. ఆడవారి కంటే మగవాళ్లు తక్కువగా జీవిస్తున్నారు.పురుషుల సగటు ఆయుర్దాయం 2011-2015 కాలంలో సుమారు 67.10 సంవత్సరాలు ఉండగా, 2031-2035 నాటికి 71.40 సంవత్సరాలకు పెరుగుతుందని అంచనా. అదే కాలంలో స్త్రీల ఆయుర్దాయం దాదాపు 71.10 సంవత్సరాల నుండి 75.60 సంవత్సరాలకు పెరగడంతో వారు మరింత మెరుగ్గా బతుకుతారని భావిస్తున్నారు. అంటే ఇప్పటిదాకా మగాళ్ల కంటే మహిళలే ఎక్కువగా జీవిస్తున్నారు. భవిష్యత్తులు కూడా ఇది ఇలాగే కొనసాగనుంది.శిశు మరణాల రేటు తగ్గుదలతో పాటు, తెలంగాణ రాష్ట్రంలో మొత్తం సంతానోత్పత్తి రేటు కూడా గణనీయంగా తగ్గుతోంది. 2013-2035 మధ్య తెలంగాణ సంతానోత్పత్తి రేటు 1.5కి తగ్గుతుంది. పుట్టే పిల్లల సంఖ్య తగ్గడం, ఎక్కువ కాలం జీవించే వ్యక్తులతో జనాభాలో అధిక వయస్సు వర్గాలవారు ఉంటారని వైద్యులు అభిప్రాయపడుతున్నారు.తెలంగాణతో సహా భారత రాష్ట్రాల జనాభా పరిస్థితి మారుతోందని, ప్రజలు ఎక్కువ కాలం జీవించడమే కాకుండా జనాభాలో వృద్ధాప్యం కూడా పెరుగుతోందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ప్రజారోగ్య విధాన నిపుణులు ఈ నివేదికలోని అంశాల గురించి ప్రస్తావిస్తున్నారు.60 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న జనాభా నిష్పత్తి గణనీయంగా పెరుగుతుందని అంచనా. 2036 నాటికి రాష్ట్రంలో పిల్లలు ఉన్నంత మంది వృద్ధులు ఉంటారు. సంతానోత్పత్తి రేటును తగ్గుదల, వేగంగా పెరుగుతున్న వృద్ధుల జనాభాను నిర్వహించడంలో కొత్త సవాలును వచ్చే అవకాశాలు ఉన్నాయని నివేదిక చెబుతోంది.జనాభా వృద్ధి రేటు చుసుకుంటే (2011-2015లో 7.1 శాతం), (2016-20లో 5.4), (2021-25లో 3.5), (2026-30లో 1.7), (2031-35లో 0.3)గా ఉంది.శిశు మరణాల రేటు (2011-2015లో 39 శాతం), (2016-20లో 35), (2021-25లో 32), (2026-30లో 29), (2031-35లో 27 శాతం) ఉంది. మొత్తం సంతానోత్పత్తి రేటు తగ్గింది.(2011-2015లో 1.68 శాతం), (2016-20లో 1.61), (2021-25లో 1.54), (2026-30లో 1.51), (2031-35లో 1.50)గా ఉంటుంది.

## అక్కరకు కాని సంక్షేమ పథకాలు

మెదక్, డిసెంబర్ 16, (న్యూస్ పల్స్)రెండు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ సీట్లను హస్తగతం చేసుకున్నామని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు పైకి చెబుతున్నా, అంతర్గతంగా మాత్రం ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ పోరులో బీఆర్ఎస్ గ్రాఫ్ అనూహ్యంగా పెరగడం, రెండు వేలకు పైగా సర్పంచ్ స్థానాలు గెలుచుకోవడంతో కాంగ్రెస్ నాయకుల్లో అంతర్మథనం మొదలైంది. అనుకున్న లక్ష్యానికి ఎందుకు చేరుకోలేపోయామనే అంశంపై కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించిందిడీసీసీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, క్షేత్రస్థాయిలోకి వెళ్లి సీరియస్‌గా పనిచేయలేదని.. అసంతృప్తులను, అసమ్మతిని బుజ్జగించి దారిలోకి తీసుకురావడంలో డీసీసీ అధ్యక్షులతో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ ఇన్‌చార్జులు, మండల పార్టీ నాయకులువిఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రెబల్స్‌ను బుజ్జగించి.. పోటీ నుంచి తప్పించకుండా వదిలేయడం వల్లే పంచాయతీ పోరులో అనుకున్న లక్ష్యం సాధించలేకపోయామనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఈ పరిస్థితి వల్లే ఓట్లు బాగా చీలి బీఆర్ఎస్, బీజేపీ లాభపడ్డాయి అని అంటున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించడంలోనూ వెనకబడిపోయినట్లుగా కాంగ్రెస్ నేతలు గుర్తించినట్లుగా గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. అయితే 70 నుంచి 80 శాతం వరకు సర్పంచ్‌లను గెలుచుకుంటామని కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి చెబుతున్న విషయం తెలిసిందేకానీ, రెండు విడతల్లో 8,555 గ్రామాల్లో ఎన్నికలు జరుగగా కాంగ్రెస్ పార్టీ 4,579 పంచాయతీల్లో మాత్రమే విజయం సాధించింది. ఇక బీఆర్ఎస్ 2,357, బీజేపీ 457, ఇతరులు 1,162 సర్పంచ్ స్థానాల్లో గెలుపొందారు. రెండు విడతల్లో వచ్చిన ఫలితాలు మూడో విడతలో పునరావృతం కాకుండా జగ్రత్తపడా ల్సిన అవసరం ఉందని, అందుకు ప్రతి నాయకుడు అప్రమత్తంగా ఉండాలని గాంధీభవన్ నుంచి డీసీసీ అధ్యక్షులు, స్థానిక నాయకులకు ఆదేశాలు వెళ్లినట్లుగా తెలిసింది. ఇదే పరిస్థితి కొనసాగితే, త్వరలోనే పార్టీపరంగా జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్, కార్పొరేషన్ల ఎన్నికల్లో నష్టం జరుగుతుందని పార్టీ పెద్దలు హెచ్చరిక కూడా చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ వెయ్యిలోపే సర్పంచ్‌లు గెలుస్తుందని కాంగ్రెస్ నేతలు మొదటి నుం చి భావించారు.

## నిరుపేదల కష్టార్జితాన్ని దోపిడీ చేస్తున్న ఓల రేఫీడో ప్రతినిత్యం కోటి రూపాయల నుండి మూడు కోట్ల దోపిడీ : ఇన్ ఫార్మర్ లేబర్ వర్కర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ మీర్ ఇనాయత్ అలీ బాక్రి




ఇయ్యాల తెలంగాణ : గ్రేటర్ హైదరాబాద్ లోని నిరుపేదల కష్టార్జితాన్ని దోపిడీ చేస్తున్న ఓల రేఫీడో, ఉబర్ పోటర్ జోమోట్? స్విగ్గీలను నియంత్రించాలని లేదా ప్రభుత్వమే ఈ యాప్ లను తయారు చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కమిషనర్ కు ఇన్ ఫార్మర్ లేబర్ వర్కర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ మీర్ ఇనాయత్ అలీ బాక్రి డిమాండ్ చేశారు మంగళవారం దారుషఫాలో విలేకర్లు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం కోటి రూపాయల నుండి మూడు కోట్ల వరకు ఈ యాప్ లు నగరంలోని అసంఘటిత కార్మికుల దోపిడికి పాల్పడుతూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని ఆయన వాపోయారు. టూ విల్లర్ బైక్ దారుల నుండి వారి సంపాదనలో 30% దూచుకోగా ఆటో వారి నుండి ప్రతినిత్యం ప్రతి ఆటో నుండి 25 రూపాయల నుండి 40 రూపాయల వరకు వివిధ వివిధ యాప్ సమస్యలు దోపిడీ చేస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం ముఖ్యంగా పాతబస్తీ ఆటో డ్రైవర్లు జీవితాలు గడవడం చాలా కష్టం అయిపోయిందని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. ముఖ్యంగా నగరంలో టూ వీలర్ బైక్ లు వైట్?నంబర్ ప్లేట్ తో నడిపించడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే ఎలాంటి నష్టపరిహారాలు రావని వాళ్ల జీవితాలతో ఆడుకో వద్దని రవాణా శాఖ వైట్ ప్లేట్లతో నడుపుతున్న ద్విచక్ర వాహనాల పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అనేకమంది లక్షల్లో ఈ వాహనాలు నడపడం వల్ల ఆటో డ్రైవర్లకు చాలా నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. లక్షల జీతాలకు పనిచేస్తున్న వారు కూడా ఈ బైక్?లు నడపడం వల్ల నిత్యం పేదలకు చాలా నష్టం కలిగిస్తుందని ఆయన అన్నారు. అదే విధంగా ఇవన్నీ విషయాలపై సమగ్ర నివేదికను తెప్పించి పోలీసు ఉన్నత అధికారులు రవాణా శాఖ ఉన్నత అధికారులచర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు అదే విధంగా ప్రతినిత్యం కోట్లాది రూపాయలను లాభాలు పొందుతున్న ఈ యాప్ లు కనీసం వారి కోసం కష్టపడుతున్న వారికి ఇన్సూరెన్స్ కానీ పిఎఫ్ గాని ఎలాంటి భద్రతలు గాని కల్పించకపోవడం సోషనీయమని ఆయన అన్నారు. విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఇన్ ఫార్మర్ లేబర్ వర్కర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ మీర్ ఇనాయత్ అలీ బాక్రి

## హైదరాబాద్ జూకు కంగారూలు, జీబ్రాలు

హైదరాబాద్, డిసెంబర్ 16, (న్యూస్ పల్స్)నెహ్రూ జూలాజికల్ పార్క్‌ను సందర్శించే పిల్లలు, కుటుంబాలు, వన్యప్రాణి ప్రేమికులు త్వరలో మొదటిసారిగా కంగారూలను చూడబోతున్నారు. జంతు మార్పిడి కార్యక్రమంలో భాగంగా ఈ ఆస్ట్రేలియా జాతి జంతువులను తీసుకురావడానికి హైదరాబాద్ జూ సిద్ధమవుతోంది.గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో రిలయన్స్ ఫౌండేషన్ నడుపుతున్న అంతర్జాతీయ వన్యప్రాణుల రక్షణ, పరిరక్షణ కేంద్రమైన వంతారా నుండి ఒక జత కంగారూలను తీసుకురానున్నారు. వాటి కోసం ఎన్‌క్లోజర్లు, రాత్రిపూట నివాస గృహాలను ఇప్పటికే సిద్ధం చేసినట్లు జూ అధికారులు తెలిపారు. వంతారా డైరెక్టర్ బ్రిజ్ కిషోర్ గుప్తా నేతృత్వంలోని ఒక బృందం ఇటీవల హైదరాబాద్ జూలోని సౌకర్యాలు, మౌలిక సదుపాయాలను తనిఖీ చేసింది.'జూలో కంగారూలు ఉండటం ఇది మొదటిసారి. మేం త్వరలో వంతారా నుండి ఒక మగ, ఒక ఆడ కంగారూను తీసుకుంటాం. అవి వచ్చిన తర్వాత, వాటిని ప్రదర్శనకు ఉంచే ముందు కొన్ని రోజుల పాటు క్వారంటైన్‌లో ఉంచుతాం.' అని నెహ్రూ జూలాజికల్ పార్క్‌కు చెందిన ఒక సీనియర్ అధికారి తెలిపారు.ఇప్పుడు వంతారా నుంచి వచ్చే కంగారూలకు బదులుగా హైదరాబాద్ జూ నుంచి ఏనుగులలోని ఒకదానిని వంతారాకు పంపనుంది. గతంలో 2020లో జపాన్‌లోని యోకోహామా జూలాజికల్ గార్డెన్స్ నుండి నాలుగు కంగారూలను తీసుకురావాలని హైదరాబాద్ జూ ప్రణాళిక వేసింది. కానీ కొవిడ్-19 మహమ్మారి కారణంగా ఏర్పడిన అంతరాయాల వల్ల ఆ ఒప్పందాన్ని నిలిపివేశారు.ఇదిలా ఉండగా ప్రస్తుతం జూలో ఒంటరిగా ఉన్న సన్నీ అనే మగ జిరాఫీకి త్వరలో ఒక ఆడ తోడు రానుంది. సీనియర్ అధికారులు ఇటీవల మైసూరు జూను సందర్శించి ఈ మార్పిడిని ఖరారు చేశారు. ఈ నెలాఖరులోగా జిరాఫీ వస్తుందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం జూలో 2,200 కంటే ఎక్కువ జంతువులు, పక్షులతో పాటు 199 జాతుల జీవులు ఉన్నాయి.త్వరలో జీబ్రాలు కూడా ఇక్కడ మరింత సందడిగా చేయనున్నాయి. జూ త్వరలో వంతారా నుండి ఒక జత జీబ్రాలను తీసుకురానుంది. ఇప్పటికే ఆ కేంద్రం నుండి తీసుకువచ్చిన రెండు మగ, ఒక ఆడ జీబ్రాలతో కలిపి వీటి సంఖ్య పెరుగుతుంది. 37 ఏళ్ల విరామం తర్వాత హైదరాబాద్ జూకు జీబ్రాలు తిరిగి వచ్చాయి.

## పునర్విభజన రచ్చ...

హైదరాబాద్, డిసెంబర్ 16, (న్యూస్ పల్స్)జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజనపై అనేక అభ్యంతరాలు వస్తున్నాయి. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మితో హైదరాబాద్‌కు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు సమావేశం అయ్యారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో కలిసి కార్పొరేటర్లు మేయర్‌ను కలిశారు. డివిజన్ల పునర్విభజనపై చర్చించారుజీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్.. కార్పొరేటర్ల అభిప్రాయాన్ని తీసుకోనున్నారు. ఇప్పటిదాకా 13 వందలకుపైగా అభ్యంతరాలు వచ్చాయి. జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్, జోనల్, సర్కిల్ ఆఫీసుల్లో అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు. డిసెంబర్ 17వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. డిసెంబర్ 18వ తేదీన డివిజన్ల పునర్విభజనకు తుది ఆమోదం తెలపాలని జీహెచ్ఎంసీ అనుకుంటోంది.

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లతో మేయర్ గద్వాల విజయలక్ష్మి సమావేశమయ్యారు. వార్డుల పునర్విభజన శాస్త్రీయంగా చేయాలని మేయర్‌కు వినతిపత్రం అందించారు. డివిజన్ల పునర్విభజన సరిగా లేదని చాలా మంది విమర్శలు చేస్తున్నారు. ఏ ప్రాంతం డివిజన్‌లో కలుస్తుందనే విషయంపై గందరగోళం నెలకొన్నది. కొత్తగా డివిజన్ల హద్దులు, పేర్లు మార్చడంపై అనేక అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.మరోవైపు జీహెచ్ఎంసీలోని డివిజన్ల పెంపును సవాల్ చేస్తూ.. వినయ్ కుమార్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అత్యవసరంగా విచారణ చేయాలని న్యాయస్థానాన్ని కోరారు. డివిజన్ల పునర్విభజనలో తన అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదన్నారు. అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు.జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజనపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. డీ లిమిటేషన్ మీద అభ్యంతరం తెలిపేందుకు కమిషనర్‌ను కలిశామన్నారు.

# మంథని మార్కెట్ వ్యాపారస్తులకు హైకోర్టులో ఊరట

-వ్యాపారులకు సరియైన పునరావాసం కల్పించేంత వరకు ఎలాంటి పనులు చేపట్ట రాదు

-తాత్కాలిక నిర్మాణాలకు రెండు నెలల పాటు గడువు ఇచ్చిన హైకోర్టు

-నూతన మార్కెట్ నిర్మాణం పూర్తి అయిన తర్వాత వారికే కేటాయింపు చేయాలన్న షరతులు విధించిన హైకోర్టు

మంథని డిసెంబర్ 16 (న్యూస్ పల్స్) మంథని మార్కెట్ వ్యాపారస్తులకు హైకోర్టులో ఊరట లభించింది. తరలింపు, కూల్చివేతలు నిలిపి వేయాలని పిటిషన్ దారులకు మార్కెట్ తరలింపు కోసం పలు సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ తాత్కాలిక నిర్మాణాలు చేసేదాకా రెండు నెలల పాటు గడువు ఇస్తూ, నూతన మార్కెట్ నిర్మాణం పూర్తి అయిన తర్వాత వారికే కేటాయింపు చేయాలన్న షరతులు విదిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలో ఉన్న పాత కూరగాయలు,మాంసం మార్కెట్ లో కొత్త నిర్మాణాల కోసం గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 4కోట్ల రూపాయలు మంజూరు చేసింది. దాదాపు 50 మందికి పైగా ఉన్న కూరగాయలవ్యాపారుల కోసం బొక్కల వాగు కట్టపై దాదాపు 40షెడ్ లను తాత్కాలికంగా వెదురు తడకలతో ఎలాంటి సౌకర్యాలు లేకుండా, ఎండకు, వానకు, చలికి, కుక్కలు, పందులు, కోతుల నుండి రక్షణ లేకుండా కొత్త మార్కెట్ నిర్మాణం అయ్యే రెండు మూడు ఏండ్ల దాకా వ్యాపారం చేసుకోవడానికి నాలుగున్నర లక్షలతో నాసిరకం సామాగ్రి తో నిర్మాణం చేసి వ్యాపారస్తులను బలవంతంగా తరలించడానికి గాను మంథని మున్సిపల్ అధికారులు రెండు రోజుల నుండి పలు శెట్టర్ల ను ఖాళీ చేయిస్తూ కూల్చి వేతలు మొదలు పెటారు. గాజులు, పూసలు, ఇతర అలంకరణ సామాగ్రి వ్యాపారులు 15మంది,మసాలా, ఆలుగడ్డ, ఉల్లిగడ్డల వ్యాపారులు మరో 8మంది ఉండగా వీరికి ఎలాంటి పునరావాసం కల్పించకుండా ఉన్న షేట్టర్లను ఖాళీ చేయాలని మున్సిపల్ అధికారులు హుకుం జారీ చేసి, ఆ పక్కనే పునాది స్థాయిలో ఉన్న కట్టడాలను రెండు రోజుల కింద తొలగించి, మిగతా వారికి రెండు రోజుల సమయం ఇస్తూ అల్టీమేటం జారీ చేశారు.త్వరలో కూరగాయల మార్కెట్, ఆతరువాత చికెన్, మటన్ మార్కెట్ తరలించడానికి మున్సిపాలిటీ అన్ని రంగం సిద్ధం చేసుకొన్నారు. దీనిపై మంథని కూరగాయలు మర్చేంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సిద్ధం రవీందర్, ఉపాధ్యక్షులు కోరవేనా సతీష్, స్ట్రీట్ వెండర్ ఎడ్ల సాగర్ తదితరులు మంథని మార్కెట్ అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదు గానీ మా వ్యాపారం గురించి ఎలాంటి జాగ్రత్త లు తీసుకోకుండా చట్ట ప్రకారం మాకు సరియైన సౌకర్యాలతో పునరావాసం కల్పించకుండా, అది కూడా మార్కెట్ కూల్చి వేతకు దాదాపు 7లక్షల రూపాయలకు పైగా నిధులతో ఈ -ప్రోక్యూర్ టెండర్ దాఖలు కోసం ఈనెల 11 నుండి ఈనెల 16వరకు గడవు ఇచ్చి, డెమోలిషన్ టెండర్ అగ్రిమెంట్ కాక ముందే మున్సిపాలిటీ అతి ఉత్సాహంతో మార్కెట్ కూల్చివేత పనులు మొదలు పెట్టడం పై వ్యాపారులు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.ఓవైపు రాష్ట్ర హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు కాగానే మంథని మున్సిపల్ అధికారులు వెజ్ మార్కెట్ కరెంటు కట్ చేయడమే కాకుండా అఘుమేఘాల మీద మంథని మున్సిపల్ కమిషనర్ రాత్రికి రాత్రే మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ కి ఇంస్ట్రక్షన్స్ పంపి మార్కెట్ వ్యాపారస్తులకు అన్ని సౌకర్యాలతో తాత్కాలిక షెడ్లు వేసి తరలింపు కొరకు పనులు సిద్ధం చేశామని, గత మూడు నెలలుగా పలు దఫాలుగా వారితో చర్చలు జరిపామని, అందుకు కొందరు అంగీకారం తెలుపారని దాఖలు అయిన రిట్ పిటిషన్ ను డిస్మిస్ చేయాలని మున్సిపల్ అధికారులు కోరారు. ఇట్టి పిటిషన్ పై మంగళవారం విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ బి. విజయ్ సేనా రెడ్డి మున్సిపాలిటీ అధికారులు వ్యాపారస్తులకు సరియైన పునరావాసం కల్పించేంత వరకు ఎలాంటి పనులు చేపట్ట రాదనీ, రెండు నెలల్లో వ్యాపారస్తులకు కావాల్సిన సౌకర్యాలతో షెడ్ లు నిర్మాణం చేసిన తర్వాత మాత్రమే వారిని తరలించాలని, ఆ తర్వాత నూతనంగా నిర్మాణం చేసిన మార్కెట్ లో తిరిగి వారికి కేటాయింపు చేయాలని, ఇవన్నీ కూడా తెలంగాణ స్ట్రీట్ వెండర్స్ చట్టం 2014,పునరావాస సెక్షన్లు పాటిస్తూ చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. ఇట్టి పిటిషన్ ను హైకోర్టు న్యాయవాది శ్రీమతి షకీరా బేగం దాఖలు చేయగా హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ పిటిషన్ దారుల తరపున తమ వాదనలు వినిపించారు.

## ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ప్రజల వద్దకు పరిపాలన

వేకువజామునే ప్రజలను కలిసిన రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్

సమస్యలను వింటూ పరిష్కరించిన ఎమ్మెల్యే

భవిష్యత్తుపై ప్రజలకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే.

,గోదావరిఖని: డిసెంబర్ 16 (న్యూస్ పల్స్) రామగుండం కార్పొరేషన్ పరిధి గోదావరిఖని పట్టణం లోని పలు డివిజన్లలో మంగళవారం తెల్లవారుజామునే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పర్యటించారు. బైక్ పై వెళ్లి ప్రజలను కలిసి భవిష్యత్తుపై భరోసా కల్పించారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్దేశించిన ప్రజా పాలన నేపథ్యంలో ఇంటింటికి, గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ప్రజల వద్దకు వెళ్లి వారు చెప్పే సమస్యలను సవినయంగా ఉంటూ పరిష్కరించే దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పట్టణంలోని సిక్కుల వాడా, లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ పరిసర ప్రాంతాలలో బైక్ పై తిరుగుతూ ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ... మీ కుటుంబంలో ఒకడిగా ఉండే తనకు ఎప్పటికప్పుడు సమస్యలు వివరించాలని సూచించారు. అనంతరం వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామని పేర్కొన్నారు. ప్రధానంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ఇల్లు లేని వారికి ఇంటి సదుపాయాన్ని కల్పించడంతోపాటు ఆయా ప్రాంతాలలో డ్రైనేజీ, రోడ్లు, స్ట్రీట్ లైట్స్, మంచినీటికి సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు. అభివృద్ధి దిశగా వెళ్లే తనకు అడ్డంకులు ఎన్ని ఎదురైనా ఎదుర్కొని ప్రజా శ్రేయస్సు ధ్యేయమని పేర్కొన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. తాత్కాలికంగా జరిగే కొన్ని ఇబ్బందులకు భవిష్యత్తులో శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. డివిజన్ స్థాయిలో ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తున్నామన్నారు. అయితే ఇందుకోసం కోట్లాది రూపాయల నిధులను కూడా సమీకరించామని అన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుచరులు ఉన్నారు.

## జాతీయ ఉపాధి హామీ వేతనాల చెల్లింపులో జాప్యాలపై పార్లమెంటులో ఎంపీ గురుమూర్తి ప్రశ్న

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు వేతనాల చెల్లింపులో జరుగుతున్న జాప్యాలపై తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి లోక్‌సభలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖను ప్రశ్నించారు. ప్రస్తుతం కూలీల వేతనాల కోసం ప్రత్యేక “గ్రీన్ చానల్” లేకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంపై ఆధారపడాల్సి వస్తోందని, దీని కారణంగా పేద గ్రామీణ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. కార్మికుల వేతన భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రక్రియల నుంచి వేరుచేసి, కేంద్ర ప్రభుత్వం నేరుగా కూలీల ఖాతాల్లో జమ చేసే విధానాన్ని తీసుకురావాలని ఎంపీ గురుమూర్తి డిమాండ్ చేశారు.ఈ ప్రశ్నకు సమాధానంగా గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేశ్ పాశ్వాన్ మాట్లాడుతూ, ఇప్పటికే జాతీయ ఎలక్ట్రానిక్ నిధుల నిర్వహణ వ్యవస్థ ద్వారా కూలీల వేతనాలను కేంద్ర ప్రభుత్వం నేరుగా బ్యాంకు లేదా పోస్టాఫీస్ ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. ఈ విధానం ద్వారా మధ్యవర్తి దశలు తొలగిపోయి, వేతనాల చెల్లింపులో పారదర్శకతతో పాటు వేగం కూడా పెరిగిందని చెప్పారు. అలాగే డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ విధానంలో భాగంగా ఆధార్ పేమెంట్ బ్రిడ్జ్ సిస్టమ్ అమలు చేస్తున్నామని, దీనివల్ల వివిధ కారణాల వల్ల జరిగే చెల్లింపుల తిరస్కరణలు గణనీయంగా తగ్గాయని వివరించారు.దేశవ్యాప్తంగా 2025 డిసెంబర్ 11 నాటికి 12.16 కోట్ల క్రియాశీల కూలీలలో 99.67 శాతం మందికి ఆధార్ సీడింగ్ పూర్తైందని, 99 శాతం మందికి పైగా కూలీలు నేరుగా తమ బ్యాంకు ఖాతాల్లో వేతనాలు పొందుతున్నారని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్ర స్థాయి పరిపాలనా జాప్యాల వల్ల కూలీలు నష్టపోకుండా ఉండేందుకు జాతీయ ఎలక్ట్రానిక్ నిధుల నిర్వహణ వ్యవస్థ ఇప్పటికే సమర్థవంతంగా పనిచేస్తోందని, నిధులను వివిధ స్థాయిల్లో నిల్వ చేయకుండా నేరుగా కూలీలకు వేతనాలు చెల్లించడాన్ని ఈ వ్యవస్థ నిర్ధారిస్తోందని మంత్రి తెలిపారు.

## అధికారులు సమన్వయంతో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల, మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలుఅధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు.బుధవారం జరిగే మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. పెగడపెల్లి, ఎండపెల్లి, గొల్లపెల్లి మండలంలో రేపు జరగనున్న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలక్షన్ మెటీరియల్ పంపిణి ని పరిశీలించారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని,రిసెప్షన్ సెంటర్ ను సందర్శించి, పోలింగ్ అధికారులకు ఇచ్చిన మెటీరియల్ ను పరిశీలించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పా ట్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.ఈ పర్యటనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, డిపివో రఘువరన్, జిల్లా నోడల్ అధికారులు పి. నరేష్, మదన్మోహన్, రవి కుమార్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, డీఎస్పీ రఘు చందర్,ఎమ్మార్వోలు, ఎంపీడీవో లు, ఎం.పి.ఓ.లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్లోరి లలితకు మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి నివాళులు

మెదక్ రూరల్, డిసెంబర్ 16 : మెదక్ మండలం చిట్యాల మాజీ సర్పంచ్ పట్లోరి వెంకటేశం తల్లి పట్లోరి లలిత సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు ఎం పద్మా దేవేందర్ రెడ్డి మంగళవారం చిట్యాల గ్రామానికి చేరుకొని



పట్లోరి లలిత భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మాజీ సర్పంచ్ వెంకటేశంను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ,మనోధైర్యాన్ని అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తల్లి లలిత అనాగోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరం అని అన్నారు. అదేవిధంగా పెరూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రామన్నగారి శేఖర్ తండ్రి రామన్నగారి. పోచయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న పద్మా దేవేందర్ రెడ్డి మంగళవారం పెరూర్ గ్రామం చేరుకొని పోచయ్య చిత్ర పటానికి పూలమాలలతో నివాళులర్పించారు.శేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. వీరి వెంట మెదక్ మండల పార్టీ అధ్యక్షుడు ఎం ఆంజ గౌడ్ ,మాజీ ఎంపీపీ కొత్తపల్లి కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ యాదగిరి, నాయకులు రామచంద్రా రెడ్డి, యాదా గౌడ్, యాదగిరి, ఏగొండ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ జన్మదిన వేడుకలు



తుంగతుర్తి, డిసెంబర్ 16 : తుంగతుర్తి మండల కేంద్రంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ జన్మదిన వేడుకను బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య తుంగతుర్తి మెయిన్ రోడ్డుపై భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తుంగతుర్తి మండలంలో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో నూతన సర్పంచులుగా ఎన్నికైన మాతంగి వెంకటమ్మ, చింతకుంట్ల మనోజ్, తప్పెట్ల యల్లయ్య, మేడదుల రమేశ్‌కు పార్టీ కార్యాలయంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండగాని రాములుగౌడ్, దొంగరి శ్రీనివాస్, గోపగాని శ్రీనివాస్, రమేశ్, వెంకటేశ్, వెంకన్న, సోమన్న, సురేశ్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

## సింగరేణికి బొగ్గు గనులను కేటాయించకుంటే ఆందోళనలు చేపడతాం : వాసిరెడ్డి సీతారామయ్య

గోదావరిఖని : సింగరేణిలో యాజమాన్యం గుర్తించిన బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి ఇవ్వకుండా టెండర్ ప్రక్రియ ద్వారా ప్రైవేటు సంస్థలకు ఇస్తే బొగ్గు తవ్వకాలను అడ్డుకుంటామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య హెచ్చరించారు. మంగళవారం ఆయన గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్ లను సింగరేణి కి ఇవ్వకుండా టెండర్ ప్రక్రియ ద్వారా ఆదాని గ్రూప్, ఏ.ఎం.ఆర్, మెగా కృష్ణా రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన జెన్ కో సంస్థలు టెండర్ లో పాల్గొనేందుకు టెండర్ ఫారాలు కొనుగోలు చేశారని ఆయన ఆరోపించారు.సింగరేణి బొగ్గు బ్లాక్స్ ప్రైవేటు కు వెళితే సింగరేణి మనుగడ కుంటుపడుతుందని ఆయన ఆరోపించారు.



కార్మికులు, అధికారుల భవిష్యత్తు అంధకారంలోకి వెళుతుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి కి చెందిన బొగ్గు గనులు దక్కాలంటే కోల్ బెల్ట్ ఎమ్మెల్యే లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా సింగరేణిలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు సింగరేణి పరిరక్షణ సమితి పేరుతో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం అన్ని రాజకీయ పార్టీలు, యూనియన్ లు చేసిన పోరాటాల స్ఫూర్తితో సింగరేణిలో ఉద్యమాలు చేయడం వల్ల సింగరేణి మనుగడ కొనసాగుతుందన్నారు.ప్రభుత్వాల తీరు మారకుంటే సింగరేణి పరిరక్షణ సమితి పేరుతో అన్ని కార్మిక సంఘాలను, రాజకీయ పార్టీలను, కోల్ బెల్ట్ శాసనసభ్యుల తో కలిసి పోరాటాలు, ఉద్యమాలు చేస్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, ఏఐటియుసి ఆర్జీ శ్రీ బ్రాంచి కార్యదర్శి మందల రాంచంద్రారెడ్డి, నాయకులు సిర్ర మల్లికార్జున్, దాసరి శ్రీనివాస్, ఇజ్జగిరి రాజు, దాసరి అనిల్, ఆజీం పాషా, ఆకుల సురేష్, కీర్తి శేఖర్, దేవేందర్ రెడ్డి, బొల్లి శ్రీనివాస్, దోరగండ్ల మల్లయ్య, ఎర్రగొల్ల చేరాలు, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అనుకూలించని వాతావరణం.. విమానాల రాకపోకలపై ప్రభావం..!

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ నగరంలో వాయు కాలుష్యం కొనసాగుతున్నది. వాయు కాలుష్యానికి తోడు దట్టంగా పొగమంచు కమ్మేసింది. దాంతో విమానాల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. దాంతో ఇందిరాగాంధీ విమానాశ్రయంలో పెద్ద ఎత్తున ఇండిగో, ఎయర్ ఇండియా విమానాలు రద్దయ్యాయి. ఈ క్రమంలో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ ప్రయాణీలకు అడ్వైజరీ చేసింది. ఢిల్లీ విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతున్నాయని పేర్కొంది. అయితే, పలు విమానాల రాకపోకలపై ప్రభావితం ఉండవచ్చని పేర్కొంది. ప్రయాణీకులకు సహాయం అందించేందుకు తమ సిబ్బంది అన్ని టెర్మినల్స్‌లో అందుబాటులో ఉన్నారని పేర్కొంది.ఆయా విమానాలకు సంబంధించిన తాజా సమాచారం కోసం ఎయిర్‌లైన్‌తో టచ్‌లో ఉండాలని సూచించింది. ఢిల్లీతో పాటు ఉత్తర భారతంలో సోమవారం సైతం పెద్ద ఎత్తున పొగ మంచు కమ్మేయడంతో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఢిల్లీ విమానాశ్రయంలో భారీ ట్రాఫిక్ రద్దీతో పాటు పార్కింగ్‌కు కొరత ఏర్పడింది. దురదృష్టవశాత్తు అనేక ఎయిర్ ఇండియా విమానాలు ఆలస్యం, రద్దయ్యాయి. అనివార్య పరిస్థితులు ఎయిర్‌లైన్ నియంత్రణకు లేనప్పటికీ.. ప్రభావితమైన ప్రయాణీకులు రద్దయిన విమానాలకు రీఫండ్, రీషెడ్యూల్ కోసం తమ బృందాలు 24గంటలు అందుబాటులో ఉంటాయని ఎయిర్ ఇండియా తెలిపింది.



## సర్పంచ్ ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకుంటాం.. ఖైరదట్వా గ్రామస్థుల హెచ్చరిక

నార్నూర్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు ఓటర్ జాబితా లో తమ పేర్లు లేకుండా చేసిన బూత్ లెవల్ అధికారిపై చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం ఖైరదట్వా గ్రామస్థులు డిమాండ్ చేశారు. బీఎల్‌వోపై చర్యలు తీసుకోకపోతే సర్పంచ్ ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు.మంగళవారం ఈ మేరకు గ్రామంలోని కుమ్రం భీం విగ్రహం వద్ద గ్రామస్థులు మాడవి నారంజీ రావు పటేల్, సార్ మేడి మాడవి తూకారాం, మాడవి జగన్నాథ్ పటేల్ విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. బీఎల్‌వో విద్యాన్ నిర్లక్ష్యంతో ఓటర్ జాబితాలో 75 మంది ఓటు హక్కును కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో 70 మంది ఓటు హక్కు కోసం దరఖాస్తులు చేసుకున్నా నేటికి జాబితాలో చోటు దక్కలేదని వాపోయారు.ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించిన ఐదుగురి పేర్లు సర్పంచ్ ఎన్నికల జాబితాలో లేకపోవడం శోచనీయమన్నారు. ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేసేందుకు కొందరి వద్ద బీఎల్‌వో రూ. వంద తీసుకొన్నట్లు ఆరోపించారు. అధికారులు స్పందించి బీఎల్‌వోపై తక్షణమే చర్యలతో పాటు విధుల నుంచి తొలగిస్తేనే నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ప్రమాణ స్వీకారం చేయిస్తామని స్పష్టం చేశారు. లేనిపక్షంలో వచ్చే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాడవి భగ్ వంత్ రావ్, మరప జాకు, తోడసం మోతిరం, పేందూర్ రాము, మాడవి జయవంత్ రావు, యూత్ అధ్యక్షుడు కుమ్ర చతుర్షావ్ తదితరులున్నారు.

ఇయ్యాల తెలంగాణ



# యాదగిరిగుట్టలో ఘనంగా ధనుర్మాస వేడుకలు

యాదగిరిగుట్ట: భక్తుల కొంగు బంగారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం ధనుర్మాస వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం నుంచి జనవరి 14వ తేదీ వరకు ఈ వేడుకలను నిర్వహించనున్నారు. గోదాదేవి అమ్మవారు శ్రీరంగనాథుని కొలుస్తూ నెల రోజులపాటు నిర్వహించే పాశుర పఠనాలను ఆలయ అర్చకులు, పారాయణీకులు ప్రత్యేకంగా జరిపిస్తారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం 4.30 నుంచి 5 గంటల వరకు శ్రీస్వామి వారి ఆలయ ముఖ మండపంపై ఉత్తర భాగంలోని హాల్‌లో గోదాదేవి అమ్మవారిని వేంచేపు చేసి తిరుప్పావై కార్యక్రమం నిర్వహిస్తారు. దీంతోపాటు మార్గళి నివేదన వంటి వేడుకలు జరుగనున్నాయి. ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఆలయ నిత్య కైంకర్యాల సమయాల్లో మార్పులు చేశారు. మంగళవారం నుంచి వచ్చే నెల 14వ తేదీ వరకు వేకువజామున 3.30 గంటలకు ఆలయాన్ని తెరిచి స్వామివారిని మేల్కొలిపి సుప్రభాతం నిర్వహిస్తారు. అనంతరం 4 గంటల నుంచి 4.30 గంటల వరకు తిరువారాధన, 4.30 నుంచి 5 గంటల వరకు తిరుప్పావై సేవాకాలం జరిపిస్తారు. 5 నుంచి 6 గంటల వరకు నివేదన, చాత్మర, 6 నుంచి 7 గంటల వరకు నిజాభిషేకం, 7 నుంచి 7.45 గంటల వరకు సహస్రనామార్చన, ఉదయం 7.45 నుంచి స్వామివారి సర్వదర్శనాలు ప్రారంభిస్తారు. ధనుర్మాసోత్సవాలలో భాగంగా జనవరి 14న రాత్రి 7 గంటలకు గోదాదేవి కళ్యాణం, 15న ఉదయం 11.30 గంటలకు ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహిస్తారు. ఘనంగా లక్షపుష్పార్చనయాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా శాస్త్రోక్తంగా లక్ష పుష్పార్చన నిర్వహించారు. సోమవారం స్వామి, అమ్మవార్ల సహస్ర నామ పఠనంతో అర్చక బృందం, వేద పండితులు వివిధ రకాల పూలతో లక్ష పుష్పార్చన నిర్వహించారు. స్వయంభూ ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవ మూర్తులను పట్టువస్త్రాలతో దివ్యమనోహరంగా అలంకరించి ప్రత్యేక వేదిక పై తీర్చిదిద్దారు. అర్చక బృందం, వేద పండితులు స్వామి, అమ్మవార్ల సహస్ర నామ పఠనంతో వివిధ రకాల పూలతో పాంచరాత్రగమశాస్త్ర ప్రకారం సుమారు రెండు గంటల పాటు లక్షపుష్పార్చన చేశారు. తెల్లవారు జామునే ఆలయం తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వయంభూ నరసింహస్వామి వారిని మేల్కొలిపారు. తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. శ్రీస్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, శ్రీఆంజనేయస్వామివారికి సహస్ర నామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పించారు. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవమూర్తుల పాదాల వద్ద 108 బంగారు పుష్పాల ఉంచి అష్టోత్తర నామాలు పఠిస్తూ అర్చించారు. సాయంత్రం వేళలో శ్రీస్వామివారికి తిరువీధిసేవ, దర్బార్‌సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. రాత్రి వేళలో శ్రీస్వామివారి తిరువారాధన చేపట్టి, స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, శ్రీఆంజనేయ స్వామివారికి సహస్రనామార్చన జరిపారు. ప్రధానాలయ మొదటి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపిన అర్చకులు ఉత్సవమూర్తులను ద్వివ మనోహరంగా అలంకరించి కల్యాణోత్సవ సేవను జరిపారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వెంచేపు చేసి కల్యాణతంతు నిర్వహించారు. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా సాగాయి. ఉద యం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. అన్ని విభాగాలను కలుపుకుని స్వామివారి ఖజానాకు రూ.20,88,907 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఈవో వెంకట్రావు తెలిపారు.

# పోటీకి సిద్ధమవుతున్నకవిత పార్టీ



హైదరాబాద్, డిసెంబర్ 16, (న్యూస్ పల్స్)తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, 2029 ఎన్నికల్లో తాము పోటీ చేస్తామని.. పార్టీకి మాత్రం ప్రజలు సూచించిన పేరును మాత్రమే పెడతామన్నారు. 'ఆస్క్ కవిత' ఇంటరాక్షన్‌లో పాల్గొన్న ఆమె, యువతకు ఉద్యోగాలు కల్పించడమే తన ప్రథమ ప్రాధాన్యమన్నారు. కాంగ్రెస్ పాలన హామీలను నెరవేర్చడంలో 'అట్టర్ ఫ్లాప్' అయ్యిందని.. ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు ఆత్మహత్యలు, సింగరేణి నిర్లక్ష్యంపై ప్రభుత్వంపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. వ్యక్తిగత అంశాల్లో, తాను చిరంజీవి అభిమానిని అని తెలిపారు. తెలంగాణ రాజకీయాల్లో రాబోయే కాలంలో కీలక పరిణామాలు చోటు చేసుకోబోతున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంకేతాలు ఇచ్చారు. సామాజిక తెలంగాణను తమ ప్రధాన లక్ష్యంగా ప్రకటించిన ఆమె.. 2029 సార్వత్రిక ఎన్నికల్లో తాము పోటీలో ఉంటామని స్పష్టం చేశారు. సోమవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) వేదికగా 'ఆస్క్ కవిత' హ్యాష్‌ట్యాగ్‌పై నెటిజన్లు అడిగిన ప్రశ్నలకు ఆమె నిశితంగా సమాధానాలు ఇచ్చారు. కొత్త పార్టీ స్థాపనపై అడిగిన ప్రశ్నకు కవిత ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. 2029 ఎన్నికల్లో పోటీ చేస్తామని స్పష్టం చేసిన ఆమె.. పార్టీ పేరును ప్రజలు సూచించిన దానినే పెడతామన్నారు. యువత, మహిళలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు జాగృతి కృషి చేస్తుందన్నారు. యువత తమకు నచ్చిన రంగాల్లో అవకాశాలు పొందాలని.. అందుకు వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఉద్యోగాలు, స్కిల్, భద్రత ఈ మూడింటిలో దేనికి ప్రాధాన్యం ఇస్తారని ప్రశ్నించగా.. యువతకు ఉద్యోగాలు కల్పించడమే తన ప్రథమ ప్రాధాన్యమని కవిత తేల్చిచెప్పారు. జాగృతిని బలంగా తయారు చేసి, త్వరలోనే మెంబర్‌షిప్ డ్రైవ్ ప్రారంభిస్తామని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో కొనసాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం 'అట్టర్ ఫ్లాప్' అయ్యిందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు చదువులకు దూరం కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రైతుల ఆత్మహత్యలు చాలా బాధాకరమని అన్నారు. ఫార్మా సిటీ కోసం తీసుకున్న భూముల్లో ఫ్యూచర్ సిటీ అంటూ హడావుడి చేయటంపై మండిపడ్డారు. త్వరలోనే అక్కడి రైతులకు మద్దతుగా పోరాటం చేస్తామని ప్రకటించారు. సింగరేణి సంస్థను తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. హెచ్‌ఎంఎస్‌తో కలిసి ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు. హైదరాబాద్‌లో వెస్ట్ సిటీపై పెట్టిన శ్రద్ధ ఈస్ట్ సిటీని, అభివృద్ధి చేయటంలో పెట్టలేదని, ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని కవిత విమర్శించారు. కవిత తన వ్యక్తిగత అభిరుచులకు సంబంధించిన ప్రశ్నలకు కూడా సమాధానం ఇచ్చారు. తాను చిరంజీవి అభిమానిని అని స్పష్టం చేశారు. నటుడు రామ్‌చరణ్ చాలా హంబుల్‌గా ఉండే మంచి డ్యాన్సర్ అని చెబుతూనే.. చిరంజీవి తర్వాతే రామ్‌చరణ్ అని సరదాగా పేర్కొన్నారు. చిన్నప్పుడు ఎర్రమంజిల్‌లో గడిపిన క్షణాలు తనకు అత్యంత సంతోషాన్ని ఇచ్చాయని తెలిపారు.

# ప్రియాంక గాంధీతో పీకే మంతనాలు



న్యూఢిల్లీ, డిసెంబర్ 16, (న్యూస్ పల్స్)రాజకీయాల్లో శాశ్వత మిత్రులు ఉండరు, శాశ్వత శత్రువులు ఉండరు.. ఉండేది కేవలం శాశ్వత ప్రయోజనాలు మాత్రమే. ఈ నానుడిని నిజం చేస్తూ.. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీతో భేటీ కావడం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఒకప్పుడు కాంగ్రెస్ నాయకత్వంపై అసహనంతో సొంత కుంపటి పెట్టుకున్న పీకే, ఇప్పుడు మళ్లీ అదే పార్టీ గడప తొక్కడానికి ప్రధాన కారణం.. ఇటీవలి బీహార్ ఎన్నికల ఫలితాలే అని చెప్పొచ్చు. ఇటు కాంగ్రెస్, అటు జన్ సురాజ్.. రెండూ ఘోర పరాజయాన్ని చవిచూసిన వేళ, ఈ కలయిక భవిష్యత్ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చబోతోందా అనే ఆసక్తి నెలకొంది. పీకే ? ప్రియాంకల భేటీకి కారణం బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ప్రశాంత్ కిశోర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా స్థాపించిన జన్ సురాజ్ పార్టీకి బీహార్ ప్రజలు గట్టి షాక్ ఇచ్చారు. మొత్తం 238 స్థానాల్లో పోటీ చేస్తే, ఒక్క సీటు కూడా గెలవకపోగా.. ఏకంగా 236 చోట్ల డిపాజిట్లు గల్లంతయ్యాయి. "వ్యూహకర్తగా గెలిపించడం వేరు.. నాయకుడిగా గెలవడం వేరు" అనే సత్యాన్ని ఈ ఫలితాలు పీకేకి రుచి చూపించాయి. మరోవైపు కాంగ్రెస్ పరిస్థితి కూడా అంతకంటే భిన్నంగా ఏమీ లేదు. మహాకూటమిలో భాగంగా 61 సీట్లలో పోటీ చేసిన హస్తం పార్టీ, కేవలం 6 సీట్లకే పరిమితమైంది. ఈ ఫలితాలు రెండు పార్టీల అస్తిత్వాన్నే ప్రశ్నించేలా మారాయి. ఈ నేపథ్యంలోనే, ఇద్దరు పరాజితులు కలిసి భవిష్యత్ ప్రయాణం సాగించాలనే నిర్ణయానికి వచ్చినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. నిజానికి ప్రశాంత్ కిశోర్ కాంగ్రెస్ గూటికి చేరడం ఇది కొత్తేమీ కాదు. జేడీయూ నుంచి బయటకు వచ్చాక, ఆయన కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవనం కోసం ఒక బృహత్తర ప్రణాళికను సోనియా గాంధీకి సమర్పించారు. గాంధీ కుటుంబం కాని వ్యక్తికి పార్టీ పగ్గాలు అప్పజెప్పడం దగ్గరి నుంచి, సంస్థాగత నిర్మాణం వరకు అనేక సంచలనాత్మక మార్పులను ఆయన సూచించారు. అయితే, సోనియా గాంధీ ఆ నివేదిక పరిశీలనకు ఒక కమిటీని వేసి, పీకేను ఆ కమిటీలో ఒక సభ్యుడిగా చేరమన్నారు. కానీ, నిర్ణయాధికారాలు లేని కమిటీలో ఉండలేనని, తనకు ఫ్రీ హ్యాండ్ కావాలని పీకే పట్టుబట్టడంతో ఆ చర్చలు విఫలమయ్యాయి. ఆ తర్వాతే ఆయన జన్ సురాజ్ యాత్రను ప్రారంభించారు. సోనియా గాంధీ హయాంలో విఫలమైన చర్చలు, ఇప్పుడు ప్రియాంక గాంధీ చొరవతో మళ్లీ చిగురించడం ఆసక్తికరం. ప్రస్తుతం కాంగ్రెస్ లో రాహుల్ గాంధీ తర్వాత అత్యంత క్రియాశీలకంగా ఉన్నది ప్రియాంకే. ఆమెతో పీకే భేటీ అవ్వడం వెనుక రెండు ప్రధాన కారణాలు కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో సొంత పార్టీని నిర్మించి, క్యాడర్ ను తయారు చేసుకోవడం ఎంత కష్టమో పీకేకి బీహార్ ఎన్నికలు అర్థం చేయించాయి. ఇప్పటికే బలమైన ఓటు బ్యాంకు, చరిత్ర ఉన్న కాంగ్రెస్ లాంటి ప్లాట్ ఫామ్ పై తన వ్యూహాలను అమలు చేయడం సులువని ఆయన భావిస్తుండవచ్చు. వరుస ఓటములతో కునారిల్లుతున్న కాంగ్రెస్ కు, కేవలం సిద్ధాంతాలు మాత్రమే సరిపోవు.. గెలిచే వ్యూహం కావాలి. ఆ లోటును భర్తీ చేయగల సత్తా పీకేకి ఉందని అధిష్టానం నమ్ముతోంది. తాజా సమాచారం ప్రకారం, ప్రశాంత్ కిశోర్ మళ్లీ కాంగ్రెస్ కోసం పనిచేసేందుకు కొన్ని తాజా ప్రతిపాదనలతో వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఈసారి ఆయన పాత్ర కేవలం ఎన్నికల వ్యూహకర్త గా ఉంటుందా? లేక పార్టీలో చేరి కీలక పదవిని చేపడతారా? అన్నది తేలాల్సి ఉంది. జన్ సురాజ్ ను కాంగ్రెస్ లో విలీనం చేస్తారా అనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో, టికెట్ల కేటాయింపులో తనకు స్పష్టమైన పాత్ర కావాలని పీకే కోరుతున్నట్లు సమాచారం. మొత్తానికి, బీహార్ ఎన్నికల ఫలితాలు ప్రశాంత్ కిశోర్ కు వాస్తవికతను, కాంగ్రెస్ కు అనివార్యతను గుర్తుచేశాయి. ప్రశాంత్ కిశోర్ దగ్గర బ్లూ ప్రింట్ ఉంది, కాంగ్రెస్ దగ్గర బ్రాండ్ ఉంది. ఈ రెండూ కలిస్తేనే బీజేపీ వంటి బలమైన శక్తిని ఎదుర్కోగలమని ఇరువురూ గ్రహించినట్లు కనిపిస్తోంది. ప్రియాంక గాంధీతో జరిగిన ఈ భేటీ.. కేవలం చర్చలకే పరిమితమవుతుందా లేక కాంగ్రెస్ వార్ రూమ్ లో పీకే మళ్లీ చక్రం తిప్పుతారా అనేది రాబోయే రోజుల్లో తేలనుంది.

# ఫ్రీ క్యాన్సర్ వ్యాక్సిన్

మాస్కో, డిసెంబర్ 16 (న్యూస్ పల్స్) క్యాన్సర్.. ప్రస్తుతం సమాజంలో వేగంగా విస్తరిస్తున్న వ్యాధుల్లో ఇదీ ఒకటి. మారుతున్న జీవనశైలి.. ఆహారపు అలవాట్లు, వాతావరణ పరిస్థితుల కారణంగా స్త్రీపురుష బేధం లేకుండా.. వయసుతో సంబంధం లేకుండా.. క్యాన్సర్ విస్తరిస్తోంది. ఇప్పటి వరకు చికిత్స తప్ప నివారణ లేని వ్యాధి. అయితే దీనికి రష్యా శుభవార్త చెప్పింది. క్యాన్సర్ నివారణకు వ్యాక్సిన్ అభివృద్ధి చేసినట్లు అధికారికంగా ప్రకటించింది. త్వరలో ప్రపంచవ్యాప్తంగా ఉచితంగా అందిస్తామని కూడా తెలిపింది. ఈ ఆవిష్కరణ ఆరోగ్య రంగంలో భారీ మలుపును తీసుకురావచ్చు. ఈ వ్యాక్సిన్ ఎంఆర్ఎన్ఏ సాంకేతికతపై ఆధారపడి రూపొందించబడింది, ఇది శరీరంలో క్యాన్సర్ కణాలను గుర్తించి నశింపజేసే రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. మెలనోమా, లంగ్ క్యాన్సర్, ప్యాన్క్రియాస్ వంటి ఆరు ముఖ్య రకాలపై ప్రధానంగా పనిచేస్తుంది. రష్యా గమాలేయా జాతీయ ఎపిడెమాలజీ ? మైక్రోబయాలజీ రీసెర్చ్ సెంటర్‌లో అభివృద్ధి చేసిన ఈ వ్యాక్సిన్‌కు 'ఫ్యూచర్?వీ' అనే పేరు ప్రతిపాదించారు. మొదటి, రెండవ దశ ట్రయల్స్‌లో 100 మంది పైగా రోగులపై పరీక్షలు విజయవంతమయ్యాయి. ట్యూమర్ పరిమాణం 30?50% తగ్గడం, రోగ నిరోధకత పెరగడం గమనించారు. మూడవ దశ 2026లో ప్రారంభం కానుంది, ఇందుకు డబ్ల్యూహెచ్‌వో, ఈఎంఏ ఆమోదాలు కోరుతున్నారు. 2026 చివరి నుంచి ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ వ్యాక్సిన్ ఉచితంగా అందజేయనున్నారు. రష్యా ప్రభుత్వం, గమాలేయా సెంటర్, అంతర్జాతీయ సంస్థల సహకారంతో 10 కోట్ల డోసులు ఉత్పత్తి చేయబడతాయి. దిగువ ఆదాయ వర్గాలు, అభివృద్ధి చెడుతున్న దేశాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపింది. భారత్, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలతో ఒప్పందాలు కుదిరినట్లు వెల్లడించింది. మరోవైపు ప్రపంచ ఆరోగ్య సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి, కానీ పూర్తి డేటా ప్రచురణకు ఆందోళన వ్యక్తం చేశాయి. పేటెంట్ హక్కులు, ఉత్పత్తి సామర్థ్యం ప్రధాన సవాళ్లు. విజయం సాధిస్తే, క్యాన్సర్ మరణాలు 40% తగ్గవచ్చని నిపుణులు అంచనా. ఈ వ్యాక్సిన్ విస్తరణతో క్యాన్సర్ చికిత్స ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. పర్సనలైజ్డ్ మెడిసిన్‌కు మార్గం సుగమం అవుతుంది. మరిన్ని ట్రయల్స్ జరిగిన తర్వాత పూర్తి అమలు సాధ్యమవుతుంది.

## బీఆర్ఎస్ అభ్యర్థిని పరామర్శించిన కేటీఆర్

హైదరాబాద్, కాంగ్రెస్ నేతల దాడిలో తీవ్ర గాయాల పాలై యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఎల్లారెడ్డి నియోజకవర్గం, సోమార్పేట్ గ్రామానికి చెందిన (బీఆర్ఎస్ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన) బిట్ల బాలరాజు, ఆయన భార్య గంజి భారతి ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. అయనతో పాటు ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ వున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ బాధితులకు ధైర్యం చెప్పి, వైద్య ఖర్చులు పార్టీనే భరిస్తుందని.. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# సానుభూతి మంత్రంతో రేవంత్

హైదరాబాద్, డిసెంబర్ 16, (న్యూస్ పల్స్)ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడం లేదు. పరిపాలన కూడా సరిగ్గా లేదు. అధిష్టానం ఏమాత్రం స్వేచ్ఛ ఇవ్వడం లేదు. అభివృద్ధి ఆగిపోయింది. అప్పులు తేవడం పెరిగిపోయింది. 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ విపరీతంగా అభివృద్ధి చెందితే.. ఇప్పుడు మాత్రం నేల చూపులు చూస్తోంది" ఇదిగో ఇలా సాగిపోతోంది గులాబీ పార్టీ విమర్శల వ్యవహారం. సోషల్ మీడియా ద్వారా రేవంత్ రెడ్డిని తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతోంది. రేవంత్ వేసే ప్రతి అడుగును భూతద్దంలో పెట్టి చూస్తోంది గులాబీ సోషల్ మీడియా. ఈ స్థాయిలో విమర్శలు.. స్వపక్షం నుంచి ఒత్తిడి.. అధిష్టానం నుంచి అంతగా లభించని సపోర్టు.. ఇన్ని ప్రతికూలతల మధ్య రేవంత్ రెడ్డి పడుతున్న ఇబ్బందులు మామూలువి కాదు. ఇన్ని సమస్యలు ఎదుర్కొంటూనే పరిపాలన సాగిస్తున్నారు రేవంత్ రెడ్డి. వాస్తవానికి అతని స్థానంలో మరొక నాయకుడు ఉండి ఉంటే పరిస్థితి మరో విధంగా ఉండేది.. కాంగ్రెస్ పార్టీ నాలుగు ముక్కలయ్యేది. తనకున్న చాకచక్యంతో.. పరిజ్ఞానంతో ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నారు రేవంత్ రెడ్డి.. ఆయన పరిపాలనలో లోపాలు లేవా? ప్రజలకు అంతా మంచే జరుగుతోందా? ప్రభుత్వం నుంచి ప్రజలకు బ్రహ్మాండమైన సహకారం లభిస్తోందా? ఈ ప్రశ్నలకు లేదు అని, కాదు అని సమాధానం రావచ్చు. అందులో అనుమానం కూడా లేదు. కాకపోతే ఇన్ని ప్రతికూలతల మధ్య.. రేవంత్ రెడ్డి పరిపాలన సాగించడమే అసలైన ఆశ్చర్యకరమైన విషయం. ముఖ్యమంత్రి అయిన తర్వాత తీసుకున్న నిర్ణయాలు కొన్ని వివాదాస్పదంగా మారాయి. మంత్రుల వ్యవహార శైలి కూడా ఇబ్బందికరంగా మారింది.. ఇవన్నీ ప్రతిపక్ష గులాబీ పార్టీకి అనుకూలంగా మారాయి. అయితే ఇన్ని అవరోధాలు ఉన్నప్పటికీ.. రేవంత్ రెడ్డి పరిపాలన రథాన్ని సవ్యంగా ముందుకు సాగించడమే ఇక్కడ అసలైన గొప్ప విషయం. ఎందుకంటే గులాబీ పార్టీ సోషల్ మీడియా బలంగా ఉంది. ఆ పార్టీ మొత్తాన్ని కేటీఆర్ నడిపిస్తున్నారు. ఆర్థికంగా గులాబీ పార్టీకి బలం విపరీతంగా ఉంది. అధికార కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నుంచి మొదలు పెడితే నాయకుల వరకు అన్ని లోపాలు కనిపిస్తున్నాయి. అయినప్పటికీ రేవంత్ రెడ్డి వీటన్నింటిని దాటుకొని అటు పార్టీని.. ఇటు ప్రభుత్వాన్ని ముందు వరుసలో నిలపడమంటే మామూలు విషయం కాదు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో వరస విజయాలను సాధిస్తుంది.. తెలంగాణలో చెప్పుకునే స్థాయిలోనే మెజారిటీ సాధించిన కాంగ్రెస్ పార్టీ.. ముందుగా కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో విజయం సాధించింది.. ఆ తర్వాత జూబ్లీహిల్స్ ఉపయోగ ఎన్నికల్లో గెలుపును అందుకుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవదని.. ఈ ఉప ఎన్నికలు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రెఫరెండం అని కేటీఆర్ పదేపదే వ్యాఖ్యానించారు. కానీ వాస్తవ ఫలితం మాత్రం రేవంత్ రెడ్డికి అనుకూలంగా వచ్చింది. ఒకరకంగా రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ద్వారా అటు కేటీఆర్ కు, ఇటు గులాబీ పార్టీకి ఏకకాలంలో చెక్ పెట్టారు. దానిని మర్చిపోకముందే స్థానిక ఎన్నికల్లో ప్రతిపక్ష గులాబీ పార్టీకి దిమ్మతిరిగే విధంగా సమాధానం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రలో కనివిని ఎరుగని స్థాయిలో స్థానిక సంస్థలలో సీట్లు సాధించి సరికొత్త రికార్డు సృష్టించారు. తద్వారా గులాబీ పార్టీ తనపై పదే పదే చేస్తున్న నెగిటివ్ ప్రచారాన్ని తిప్పికొడుతున్నారు రేవంత్ రెడ్డి. ప్రజల ముందు సానుభూతి మంత్రాన్ని పఠిస్తూ సరికొత్త రాజకీయ నాయకుడిగా అవతరిస్తున్నారు.. తెలంగాణ ప్రజల్లో పాజిటివిటీ పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు.



# ఆ రెండు పదవుల కోసం డజను మంది

హైదరాబాద్, డిసెంబర్ 16, (న్యూస్ పల్స్)తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయింది. ఇప్పటి వరకూ రెండుసార్లు మంత్రి వర్గ విస్తరణ జరిగింది. ఇంకా రెండు మంత్రి పదవులు రేవంత్ రెడ్డి కేబినెట్ లో ఖాళీగా ఉన్నాయి. ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ముందు మహ్మద్ అజారుద్దీన్ ను ఒక్కరే మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. మరో రెండు పదవులు రెండేళ్లుగా ఖాళీగా ఉన్నాయి. దీంతో మంత్రి వర్గ విస్తరణ జరపాలని పార్టీ రాష్ట్ర నేతలు భావిస్తున్నారు. మరో మూడేళ్లు మాత్రమే సమయం ఉండటంతో మంత్రివర్గ విస్తరణ చేయకుండా నాన్చడం భావ్యం కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా గత రెండు, మూడు రోజుల నుంచి ఢిల్లీలోనే ఉండి పార్టీ పెద్దలను కలసి మంత్రి వర్గ విస్తరణపై చర్చించినట్లు సమాచారం. తెలంగాణ పర్యాటకం మంత్రి వర్గ విస్తరణ చేయాలంటే ముందుగా మంత్రివర్గంలోనూ కొంత ప్రక్షాళన చేయాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలియవచ్చింది. కొందరికి రెండేళ్లపాటు మంత్రిపదవిగా అవకాశమిచ్చినందున మరికొందరికి అవకాశం ఇవ్వాలంటే మంత్రివర్గ ప్రక్షాళన చేయాలని ఆయన నిర్ణయం తీసుకున్నారని సమాచారం. కొందరిని మంత్రి వర్గం నుంచి తప్పించి మరికొందరికి సామాజికవర్గం, ప్రాంతాలకు తగినట్లుగా మంత్రి వర్గం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. హైకమాండ్ మాత్రం ఇందుకు అంగీకరించిందా? లేదా? అన్నది తెలియక రాకపోయినా పంచాయతీ ఎన్నికలు ముగిసిన తర్వాత మంత్రి వర్గ విస్తరణ చేపడితేనే రానున్న ఎన్నికలకు తన టీం ను సిద్ధం చేసుకోవాలన్నది రేవంత్ ఆలోచనగా ఉంది. ఉన్న మంత్రివర్గంలో సభ్యులను అలాగే ఉంచి కేవలం ఖాళీగా ఉన్న మంత్రి పదవులను భర్తీ చేసినట్లయితే ఆశావహుల్లో మరింత నిరాశ ఎదురవుతుందని రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతల అభిప్రాయంగా కూడా ఉంది. ఖాళీగా ఉన్న మంత్రి పదవులు రెండింటితో పాటు మరో నలుగురిని అయినా తప్పించగలిగితే ఆరుగురికి కొత్త వారికి అవకాశం దక్కుతుందని, అప్పుడు ఎలాంటి అసంతృప్తులు ఉండవన్న అంచనాలో ఉన్నారు. కానీ హైకమాండ్ ఇంత వరకూ దీనిపై ఎలాంటి అనుమతి ఇవ్వలేదని తెలిసింది. కేసీ వేణుగోపాల్ తో చర్చించిన తర్వాత కూడా క్లారిటీ రానట్లే తెలిసింది. మరొకవైపు పంచాయతీ ఎన్నికల తర్వాత మాత్రం మంత్రి వర్గ విస్తరణ ఉంటుందన్న ప్రచారం బలంగా వినిపిస్తుండటంతో ఆశావహులు ఢిల్లీ బాట పట్టే అవకాశముంది. మరి మూడో దశ పంచాయతీ ఎన్నికలు ఈ నెల 17వ తేదీన జరగనున్నాయి. అయితే మంత్రి వర్గ విస్తరణ అనేది ఎప్పుడన్నది మాత్రం క్లారిటీ రాకపోవడానికి కారణం ఎవరు ఇన్.. ఎవరు అవుట్? అన్న దానిపై హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడమే.

# పిల్లలకు పెట్టే ఆహారంలో నెయ్యి చేర్చుతున్నారా.. ఒక్కసారి ఇవి తెలుసుకోండి.



నెయ్యి అనేది భారతీయ వంటకాలలో ఒక ముఖ్యమైన భాగం. ఇది ఆహారం రుచిని పెంచడమే కాకుండా, అనేక పోషక విలువలను కూడా కలిగి ఉంటుంది. పిల్లలకు పెట్టే ఆహారంలో నెయ్యి చేర్చడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పిల్లల ఎదుగుదల , ఆరోగ్యానికి నెయ్యి ఎంతో ఉపయోగపడుతుంది. నెయ్యి దాని ప్రయోజనాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు చూద్దాం.. నెయ్యిలోని పోషక విలువలు: నెయ్యిలో అనేక పోషకాలు ఉంటాయి. నెయ్యిలో సంతృప్త కొవ్వు ఆమ్లాలు, మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలు, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. ముఖ్యంగా ఒమేగా-3 మరియు ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు మెదడు అభివృద్ధికి చాలా అవసరం. నెయ్యిలో విటమిన్ ం, విటమిన్ ఆ, విటమిన్ ఇ మరియు విటమిన్ ఐ వంటి కొవ్వులో కరిగే విటమిన్లు ఉంటాయి. విటమిన్ ం కంటి చూపుకు, రోగనిరోధక శక్తికి , కణాల వృద్ధికి తోడ్పడుతుంది. విటమిన్ ఆ ఎముకల ఆరోగ్యానికి మరియు కాల్షియం శోషణకు ముఖ్యం. విటమిన్ ఇ ఒక యాంటీఆక్సిడెంట్, ఇది కణాలను నష్టం నుండి రక్షిస్తుంది. విటమిన్ ఐ రక్తం గడ్డకట్టడానికి అవసరం. నెయ్యిలో కొన్ని ఖనిజాలు కూడా ఉంటాయి. నూతన ఈవో, ఏఈవో - ఆ ఇద్దరికే ఛాన్స్, ముహూర్తం ఫిక్స్..!?" పిల్లలకు నెయ్యి ప్రయోజనాలు: నెయ్యిలో ఉండే ఒమేగా-3 మరియు ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు పిల్లల మెదడు అభివృద్ధికి చాలా అవసరం. ఇవి జ్ఞాపకశక్తిని, ఏకాగ్రతను మరియు నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచుతాయి. నెయ్యిలో ఉండే విటమిన్ ం, విటమిన్ ఇ మరియు యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇవి పిల్లలను ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. నెయ్యి జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది , ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. నెయ్యిలో ఉండే విటమిన్ ఆ ఎముకలను బలంగా చేయడానికి , కాల్షియం శోషణకు సహాయపడుతుంది. నెయ్యిలో కేలరీలు , కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి పిల్లలకు తక్షణ శక్తిని అందిస్తాయి. నెయ్యి చర్మాన్ని మృదువుగా , తేమగా ఉంచడానికి సహాయపడుతుంది. సన్నగా ఉన్న పిల్లలు ఆరోగ్యకరమైన బరువు పెరగడానికి నెయ్యి సహాయపడుతుంది. ఖీవఇ౯నీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "నేటినుండి వీరింటికి ధనలక్ష్మి.. దండోరా వేసి చెప్పిన గజకేసరి రాజయోగం" పిల్లలకు నెయ్యి ఎలా ఇవ్వాలి? పిల్లలు ఘనాహారం తినడం మొదలుపెట్టిన వెంటనే నెయ్యిని వారి ఆహారంలో చేర్చవచ్చు. 7 నెలల వయస్సు ఉన్న పిల్లలకు 3-4 చుక్కల నెయ్యిని ఆహారంలో కలపవచ్చు. 1 సంవత్సరం వయస్సు ఉన్న పిల్లలకు 1 టీస్పూన్ నెయ్యిని ఆహారంలో కలపి తినిపించవచ్చు. నెయ్యిని అన్నం, పప్పు, కూరలు, రోటీ వంటి ఇతర ఆహార పదార్థాలలో కలిపి తీసుకోవడం మంచిది. తీసుకోవాల్సిన జాగ్రత్తలు: చరిత్రలో చీకటి రోజు: పాపం మూట గట్టుకున్నారు" నెయ్యిని మితంగా ఇవ్వాలి. అధికంగా తీసుకోవడం వల్ల బరువు పెరగడం , ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. పిల్లలకు స్వచ్ఛమైన ఆవు నెయ్యిని మాత్రమే ఇవ్వాలి. కొన్ని సందర్భాలలో, నెయ్యి పిల్లలకు పడకపోవచ్చు. అటువంటి సందర్భాలలో వైద్యుడిని సంప్రదించడం మంచిది. అలెర్జీలు ఉన్న పిల్లలకు నెయ్యి ఇచ్చే ముందు జాగ్రత్త వహించాలి. అపోహ లు-వాస్తవాలు: నెయ్యి ఆరోగ్యానికి హానికరం అనేది ఒక అపోహ మాత్రమే. వాస్తవంగా స్వచ్ఛమైన నెయ్యి ఆరోగ్యానికి మంచిది. నెయ్యిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల బరువు పెరగడానికి కారణమవుతుందని భావిస్తారు. కాని మితంగా తీసుకుంటే బరువు నియంత్రణకు సహాయపడుతుంది. పిల్లలకు నెయ్యిని మితంగానే అందించాలి. నెయ్యి పిల్లలకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ, దానిని మితంగా తీసుకోవడం మరియు సరైన వయస్సులో ప్రారంభించడం ముఖ్యం. ఏదైనా సందేహం ఉంటే వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

# జ్వరం వచ్చినప్పుడు నాన్ వెజ్ తింటున్నారా? అయితే జరిగేదిదే!

చాలామంది జ్వరం వచ్చినప్పుడు నాన్ వెజ్ తినకూడదు అని చెప్తూ ఉంటారు. మరి కొంతమంది జ్వరం వచ్చినప్పుడు చికెన్ తిన్నా ఏమీ కాదని, ఎలాంటి అనుమానాలు లేకుండా చికెన్ తినవచ్చునని చెబుతూ ఉంటారు. అయితే అసలు జ్వరం వచ్చినప్పుడు నాన్ వెజ్ తినొచ్చా? జ్వరంతో బాధపడుతున్న సమయంలో తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించాలా? వైద్యులు ఏం చెబుతున్నారు? ప్రస్తుతం మనం తెలుసుకుందాం. జ్వరం వస్తే నాన్ వెజ్ తినొచ్చా ? జ్వరంతో బాధపడుతున్న సమయంలో నాన్ వెజ్ ఆహారాల జోలికి వెళ్ళకూడదు. చికెన్, మటన్ వంటి వాటికి దూరంగా ఉండాలని



చాలామంది చెబుతూ ఉంటారు, ఇక వైద్యులు కూడా జ్వరం వచ్చిన సమయంలో ఈజీగా డైజెస్ట్ అయ్యే ఆహారాలను మాత్రమే తీసుకోవాలని సూచిస్తారు. సాధారణంగా జ్వరం వచ్చిన సమయంలో మన శరీరంలో ఇమ్యూనిటీ బాగా తగ్గిపోతుంది, జీర్ణశక్తి కూడా మందగిస్తుంది. ంశ్రీబనీ ఖీవజీట "సన్నగా ఉన్నవారు బరువు పెరగాలంటే ? రోజూ ఇవి ట్రై చేయండి." నాన్ వెజ్ తింటే ఈ సమస్యలకు ఛాన్స్ అందుకే వైద్యులు నాన్ వెజ్ ఆహారాల కంటే సులభంగా జీర్ణం అయ్యే ఆహారాలను తీసుకోవాలని సూచిస్తారు. ఇక జ్వరం వచ్చిన సమయంలో మాంసాహారాన్ని తీసుకుంటే లివర్ పని తీరు మందగిస్తుంది. దీంతో జాండీస్ అయ్యే అవకాశం కూడా ఉంది. అందుకే జ్వరం వచ్చిన సమయంలో పచ్చ కామెర్ల సమస్య రాకుండా ఉండడం కోసం మాంసాహారాన్ని తీసుకోకుండా ఉంటేనే మంచిదని వైద్యులు చెబుతారు. చికెన్ తినొచ్చు కానీ... అలా తింటే ప్రమాదం మాంసాహారం మాత్రమే కాదు ఆయిల్ తో కూడిన కొన్ని రకాల ఆహారాలను కూడా తీసుకోకూడదు. త్వరగా జీర్ణమయ్యే తేలికపాటి ఆహారాలను తినడం వల్ల అవి త్వరగా జీర్ణమై శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తాయి. ఇక నాన్ వెజ్ లో చికెన్ తినడం సురక్షితమే అయినప్పటికీ విపరీతంగా మసాలాలు దట్టించి చేసిన నాన్ వెజ్ కూరలు మంచిది కాదని అవి జ్వరం వచ్చిన సమయంలో ఆరోగ్యానికి మరింత హాని చేస్తాయని చెబుతున్నారు. ఇలా చికెన్ తింటే పర్లేదు.. కానీ జాగ్రత్త అయితే ఒకవేళ తినాలి అనుకుంటే చికెన్ ను ఉడికించుకొని సూపు లాగా చేసుకుని తాగితే మంచిది. ఇవి శరీరానికి కావలసిన పోషకాలను అందిస్తాయి. అలా కాకుండా కూరల లాగా వండుకొని తినడం బాగా మసాలాలు వేసి వండుకొని తినడం జీర్ణ సమస్యలకు కారణమవుతాయి. కనుక జ్వరం వచ్చినప్పుడు సాధ్యమైనంత వరకు నాన్ వెజ్ తినకుండా ఉంటేనే మంచిది.

# సన్నగా ఉన్నవారు బరువు పెరగాలంటే ? రోజూ ఇవి ట్రై చేయండి.

కొంతమంది జన్యుపరంగా సన్నగా ఉంటారు. మరికొందరికి పోషకాహార లోపం, జీర్ణ సమస్యలు, అధిక శారీరక శ్రమ, మానసిక ఒత్తిడి, కొన్ని ఆరోగ్య సమస్యలు (థైరాయిడ్, మధుమేహం) మొదలైన కారణాల వల్ల బరువు తక్కువగా ఉండవచ్చు. అయితే సన్నగా ఉన్నవారు ఆరోగ్యకరమైన రీతిలో బరువు పెరగడానికి సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. కేవలం కేలరీలు పెంచడం మాత్రమే కాకుండా, పోషకాలు సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా బరువు పెరగవచ్చు. సన్నగా ఉన్నవారు బరువు పెరగడానికి తీసుకోవలసిన ఆహారాల గురించి వివరంగా తెలుసుకుందాం. బరువు పెరగడానికి పోషకాహారం యొక్క ప్రాముఖ్యత: బరువు పెరగాలంటే కేలరీలు ఎక్కువగా తీసుకోవాలి అనేది నిజం. కానీ, ఆ కేలరీలు జంక్ ఫుడ్ లేదా ప్రాసెస్ చేసిన ఆహారాల నుండి కాకుండా పోషకమైన ఆహారాల నుండి రావాలి. పోషకమైన ఆహారం కండరాల నిర్మాణం, ఎముకల బలం , మొత్తం ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ంశ్రీబనీ ఖీవజీట "చలికాలంలో కళ్లమ్మట నీళ్లు కారుతుంటే ఇది తెలుసుకోండి" తినవలసిన ఆహారాలు: పాల ఉత్పత్తులు: పాలు ప్రోటీన్, కాల్షియం , విటమిన్ డి లకు గొప్ప వనరు. పెరుగు, చీజ్ , పనీర్ వంటి పాల ఉత్పత్తులు కూడా బరువు పెరగడానికి సహాయపడతాయి. పాలలో కేలరీలు , పోషకాలు అధికంగా ఉంటాయి. "రాత్రిపూట స్వెటర్ వేసుకొని పడుకుంటున్నారా? ఇది తెలుసుకోండి!" గుడ్లు: గుడ్లు ప్రోటీన్ యొక్క ఉత్తమ వనరులలో ఒకటి. వాటిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఇతర పోషకాలు కూడా ఉంటాయి. గుడ్లను ఉడకబెట్టి లేదా ఆమ్లెట్‌గా తీసుకోవచ్చు. వెనుక : మాంసం ప్రోటీన్ , ఐరన్‌కు మంచి వనరు. చికెన్ , చేపలు మటన్ కంటే తక్కువ కొవ్వును కలిగి ఉంటాయి. మాంసాహారులు బరువు పెరగడానికి వీటిని తమ ఆహారంలో చేర్చుకోవచ్చు. పప్పులు , కాయధాన్యాలు: పప్పులు , కాయధాన్యాలు ప్రోటీన్, ఫైబర్, ఖనిజాలకు మంచి వనరులు. రాజ్మా, శనగలు, పెసలు వంటివి బరువు పెరగడానికి సహాయపడతాయి. జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతిఎవ "శరీరంలో ఆల్కహాల్ ఎంత సమయం ఉంటుంది.. మెదడు చేరితే డేంజరేనా?" నట్స్ , సీడ్స్ : నట్స్ , సీడ్స్‌లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్ , ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. వీటిని స్నాక్స్‌గా లేదా మీ భోజనానికి జోడించవచ్చు. బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్, నువ్వులు, అవిసె గింజలు వంటివి మీ ఆహారంలో చేర్చుకోవచ్చు. పండ్లు : పండ్లలో విటమిన్లు, ఖనిజాలు ,ఫైబర్ ఉంటాయి. అరటిపండులో కేలరీలు అధికంగా ఉంటాయి. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. కూరగాయలు : కూరగాయలలో విటమిన్లు, ఖనిజాలు , ఫైబర్ ఉంటాయి. బంగాళాదుంపలు, చిలగడదుంపలు కార్బోహైడ్రేట్‌లకు మంచి వనరులు. తృణధాన్యాలు : తృణధాన్యాలు కార్బోహైడ్రేట్లు , ఫైబర్‌కు మంచి వనరులు. బ్రౌన్ రైస్, ఓట్స్ , హోల్ వీట్ బ్రెడ్ వంటివి ఆరోగ్యకరమైన ఎంపికలు.

# మూత్రం వస్తున్నా ఆపుకుంటున్నారా.. అయితే మీ కిడ్నీలు ఎంత డేంజర్‌లో పడతాయో తెలుసా?



మూత్రం వస్తున్నా ఆపుకుంటే కలిగే సమస్యలు చాలా తీవ్రంగా ఉంటాయి. చాలా మందికి ఏదో ఒక సందర్భంలో ఈ అనుభవం ఎదురై ఉంటుంది. ప్రయాణాల్లో ఉన్నప్పుడు, మీటింగ్‌లో ఉన్నప్పుడు లేదా మరేదైనా కారణం చేత మూత్రాన్ని ఆపుకోవడం అనివార్యం కావచ్చు. కానీ ఇది తరచుగా జరిగితే ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం.మూత్రం ఎలా తయారవుతుంది?మన శరీరంలోని కిడ్నీలు రక్తాన్ని వడపోసి వ్యర్థ పదార్థాలను మరియు అదనపు నీటిని మూత్రంగా మారుస్తాయి. ఈ మూత్రం మూత్రాశయంలో నిల్వ చేయబడుతుంది. మూత్రాశయం నిండినప్పుడు, మెదడుకు సంకేతాలు వెళ్తాయి, అప్పుడు మూత్ర విసర్జన చేయాలనే కోరిక కలుగుతుంది.రాత్రిపూట స్వెటర్ వేసుకొని పడుకుంటున్నారా? ఇది తెలుసుకోండి! మూత్రాన్ని ఆపుకుంటే కలిగే తక్షణ సమస్యలు:మూత్రాశయం నిండినప్పుడు కడుపులో నొప్పి కలుగుతుంది. మూత్రాశయం నిండినప్పుడు చాలా అసౌకర్యంగా ఉంటుంది. మూత్ర విసర్జన సమయంలో నొప్పి లేదా మంట కలగవచ్చు. ఇది ఎక్కువసేపు మూత్రాన్ని ఆపుకుంటే, తరువాత మూత్ర విసర్జన చేసేటప్పుడు నొప్పి లేదా మంట కలుగుతుంది."జ్వరం వచ్చినప్పుడు నాన్ వెజ్ తింటున్నారా? అయితే జరిగేదిదే!"మూత్రాన్ని తరచుగా ఆపుకుంటే కలిగే దీర్ఘకాలిక సమస్యలు:యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ (ఋఎ): మూత్రాన్ని ఎక్కువసేపు ఆపుకుంటే బ్యాక్టీరియా మూత్రాశయంలో వృద్ధి చెందుతుంది, దీనివల్ల యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. దీని వల్ల మూత్ర విసర్జన సమయంలో మంట వచ్చే అవకాశం ఉంది. తరచుగా మూత్ర విసర్జన చేయాలనే కోరిక ఉంటుంది. కడుపు నొప్పి, జ్వరం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.కిడ్నీలో రాళ్లు: మూత్రాన్ని ఎక్కువసేపు ఆపుకోవడం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంది. మూత్రంలో ఉండే ఖనిజాలు స్ఫటికాలుగా మారి రాళ్లుగా ఏర్పడతాయి. చాలా అరుదైన సందర్భాల్లో, ఎక్కువసేపు మూత్రాన్ని ఆపుకోవడం వల్ల కిడ్నీల పనితీరు కూడా దెబ్బతినవచ్చు."శొంఠి ఆరోగ్య అద్భుతాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు!"మూత్రాశయం బలహీనపడటం: తరచుగా మూత్రాన్ని ఆపుకోవడం వల్ల మూత్రాశయం యొక్క కండరాలు బలహీనపడతాయి. దీనివల్ల మూత్రాన్ని నియంత్రించడం కష్టమవుతుంది. కొన్నిసార్లు, ఎక్కువసేపు మూత్రాన్ని ఆపుకోవడం వల్ల మూత్రం ఆపుకోలేని పరిస్థితి ఏర్పడవచ్చు.మహిళల్లో ఎక్కువ ప్రమాదం:పురుషులతో పోలిస్తే మహిళల్లో ఋఎ వచ్చే ప్రమాదం ఎక్కువ. దీనికి కారణం మహిళల యూరెత్రా (మూత్ర నాళం) పురుషుల యూరెత్రా కంటే పొట్టిగా ఉండటం. దీనివల్ల బ్యాక్టీరియా మూత్రాశయంలోకి సులభంగా చేరుతుంది.ఎంతసేపు ఆపుకోవచ్చు?సాధారణంగా, ఆరోగ్యకరమైన వ్యక్తి కొన్ని గంటల వరకు మూత్రాన్ని ఆపుకోగలడు. కానీ ఇది వ్యక్తి యొక్క శరీరం, తీసుకునే నీటి పరిమాణం, ఇతర అంశాలపై ఆధారపడి ఉంటుంది. అయితే మూత్ర విసర్జన చేయాలనే కోరిక కలిగిన వెంటనే మూత్ర విసర్జన చేయండి. రోజుకు తగినంత నీరు త్రాగండి. కెఫైన్ , ఆల్కహాల్ అధికంగా తీసుకోవడం తగ్గించండి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి.మూత్రాన్ని ఆపుకోవడం ఒక సాధారణ విషయంగా అనిపించవచ్చు, కానీ ఇది ఆరోగ్యానికి చాలా హానికరం. కాబట్టి, మూత్ర విసర్జన చేయాలనే కోరిక కలిగిన వెంటనే మూత్ర విసర్జన చేయడం చాలా ముఖ్యం. తరచుగా ఋఎ వస్తున్నా, మూత్ర విసర్జన సమయంలో నొప్పి లేదా మంట ఉన్నా, మూత్రం ఆపుకోలేకపోతే. కడుపులో లేదా వెన్నులో నొప్పి ఉంటే వైద్యుడిని సంప్రదించండి.

# చలిగా ఉందని అతిగా కాఫీ తాగుతున్నారా? డేంజర్ జోన్లో పడ్డట్టే!

అసలే చలికాలం. చలి తీవ్రతను తట్టుకోవడానికి చాలామంది విపరీతంగా కాఫీలు, టీలు తాగుతూ ఉంటారు. వణికించే చలిలో వేడివేడిగా ఉండే కాఫీ తాగితే ఆ మజాయే వేరు అని ఫీల్ అవుతూ ఉంటారు. అయితే కాఫీ తాగడం కొంతమేరకు మంచిదే అయినప్పటికీ, అతిగా తాగితే మాత్రం అనారోగ్యాలకు కారణం అవుతుందని చెబుతున్నారు. కాఫీ ఎక్కువ తాగితే ఏం జరుగుతుంది? అధికంగా కాఫీ తాగితే ఎటువంటి అనారోగ్యాలు వస్తాయి శరీరంలో ఏం జరుగుతుంది అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. అధికంగా కాఫీ తాగితే కొన్ని రకాల సమస్యలు శరీరంలో వస్తాయి. కాఫీ ఎక్కువగా తాగడం వల్ల ఎక్కువ సార్లు మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. దీనివల్ల శరీరం డిహైడ్రేట్ అవుతుంది. కాఫీ అధికంగా తాగే వారిలో ఛాతిలో మంట వంటి కొన్ని లక్షణాలు కనిపిస్తాయి.ఆ ఇద్దరికే ఛాన్స్, ముహూర్తం ఫిక్స్..!?" కాఫీ ఎక్కువ తాగితే దుష్ప్రభావాలు అధికంగా కాఫీ తాగడం మన జీర్ణవ్యవస్థ పైన ప్రభావాన్ని చూపిస్తుంది. కాఫీలో ఉండే కెఫెన్ జీర్ణాశయంలో అధికంగా ఆమ్లాలు ఉత్పత్తి అయ్యేలా చేసి ఎసిడిటీ బారిన పడేస్తుంది. దీని కారణంగా ఛాతీలో అసౌకర్యం కలుగుతుంది. కెఫిన్ శరీరంలో అధికంగా చేరితే రక్తపోటు పెరిగే అవకాశం ఉంది. కాఫీ తాగే వారు అధికంగా తాగకుండా ఉంటేనే మంచిది. హైబీపీ ఉన్నవారు ఎక్కువగా కాఫీ తాగుతున్నారా? హై బీపీ ఉన్నవారు ఎక్కువసార్లు కాఫీ తాగితే రక్తపోటు సమస్య పెరిగి దాని కారణంగా శరీరం పైన ప్రతికూల ప్రభావాలు వస్తాయి. ఇక అంతే కాదు మనం తినే ఆహారంలోని కాల్షియాన్ని మన శరీరం గ్రహించకుండా కెఫిన్ అడ్డుకుంటుంది. కాఫీ తాగిన తర్వాత గంటలోనే రక్తంలో కెఫీన్, అధికంగా చేరుతుంది. ఆ తర్వాత ఆరు గంటల పాటు మన రక్తంలోనే కెఫిన్ స్థాయిలు ఉంటాయి. కాఫీతో నిద్రలేమి సమస్య, డయాబెటిస్ రిస్క్ కాఫీ ని అధికంగా తాగడం వల్ల నిద్రలేమి సమస్య అంతేకాదు డయాబెటిస్ సమస్య కూడా వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి రక్తంలో అధికంగా కెఫిన్ చేరకుండా ఉండాలంటే కాఫీని ఎక్కువ తాగకుండా ఉండాలి. ఎవరైనా కాఫీ తాగాలనుకుంటే రోజుకు రెండు కప్పుల కన్నా ఎక్కువ కాఫీ తాగకుండా ఉండడమే మంచిది.



# దివ్య వృక్షాల పెంపకంపై టీటీడీ దూరదృష్టి

తిరుమల, డిసెంబర్ 16, దేశంలోనే తొలిసారిగా ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణకు దిశానిర్దేశం చేసే దివ్య వృక్షాల ప్రాజెక్టుకు టీటీడీ శ్రీకారం చుట్టింది. సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు వెల్లడించారు. ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం ప్రాచీన, ఆగమ శాస్త్రాలకు అనుగుణమైన హిందూ దేవాలయాల్లో అత్యంత ప్రాముఖ్యమైన ధ్వజస్తంభాల నిర్మాణానికి అవసరమైన దివ్య వృక్షాలను టీటీడీ స్వయంగా పెంచి, పరిరక్షించి వినియోగించడమేన న్నారు. సీఎం చంద్రబాబు దూరదృష్టితో రూపొందించిన తిరుమల అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు ఉంటుందన్నారు. సంప్రదాయాల పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే బాధ్యతాయుత పాలనకు ఇది నిదర్శనమని బీ.ఆర్ నాయుడు అన్నారు. ధ్వజస్తంభం కేవలం నిర్మాణాత్మక అంశం మాత్రమే కాదు. అది భౌతిక లోకానికి, దైవ లోకానికి మధ్య ఉన్న శాశ్వత బంధానికి ప్రతీకగా నిలుస్తుంది. ఆలయ ప్రాంగణంలో నిటారుగా నిలిచి ఉండే ధ్వజస్తంభం భక్తి, పవిత్రత, దైవ సన్నిధిని ప్రతిబింబిస్తుంది. ఆగమశాస్త్రాల ప్రకారం ధ్వజస్తంభం నిటారుగా పెరిగిన ఒకే చెట్టుకు చెందిన పవిత్ర వృక్ష కాండంతో తయారు చేయాలి. ఆ వృక్షాన్ని ఆధ్యాత్మిక, జ్యోతిష్య, విధి విధానాలకు అనుగుణంగా ఎంపిక చేసి, ఏళ్ల తరబడి సంరక్షించి, ఆపై శాస్త్రోక్తంగా కైంకర్యాలు నిర్వహించిన అనంతరం వినియోగిస్తారు. ఆగమ సంప్రదాయాల ప్రకారం ధ్వజస్తంభాల తయారీలో సాధారణంగా టేకు, ఏగిశా (ఇండియన్ కినో), టెర్మినేలియా, షోరియా జాతికి చెందిన వృక్షాలను వినియోగిస్తారు. ఇవి బలంగా, దీర్ఘకాలికంగా నిటారుగా పెరిగే స్వభావం కలిగి ఉండటం వల్ల ధ్వజస్తంభం అవసరాలకు అనుకూలంగా ఉంటాయి. పరిపక్వత చెందిన తర్వాత ఆ వృక్షాన్ని శాస్త్రోక్తంగా పూజించి, ఆపై ధ్వజస్తంభంగా రూపకల్పన చేస్తారు. అనంతరం దానిని కవచంతో కప్పి, తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం లాంటి అత్యంత పవిత్ర ఆలయాల్లో స్వర్ణ కవచంతో అలంకరిస్తారు. ఇక రాజగోపురం, గర్భగుడి విమానం మధ్య పవిత్ర ప్రదేశంలో ప్రతిష్ఠించే ధ్వజస్తంభంపై గరుడ ధ్వజాన్ని ఆవిష్కరిస్తారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల ప్రారంభాన్ని ప్రకటించే ఈ ధ్వజారోహణం సమస్త లోకాల్లోని దేవతలను ఆహ్వానించే శుభ సూచకంగా నిలుస్తుంది. ఇక దేశవ్యాప్తంగా 60కి పైగా ఆలయాలను టీటీడీ నిర్వహిస్తోంది. భవిష్యత్తులో వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయాలను ఆగమ నియమాలకు అనుగుణంగా నిర్మించే బాధ్యతను దృష్టిలో ఉంచుకుని ఈ దివ్య వృక్షాల ప్రాజెక్టును అత్యంత దూరదృష్టితో ప్రారంభిస్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా కాలక్రమేణ మార్పు అవసరమైన ధ్వజస్తంభాల స్థానంలో శాస్త్రోక్తంగా కొత్త ధ్వజస్తంభాలను ఏర్పాటు చేస్తారు. భవిష్యత్తులో టీటీడీ నిర్మించనున్న ఆలయాలకు అవసరమైన ధ్వజస్తంభాల కోసం పవిత్రమైన కలపను ముందుగానే సిద్ధం చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో భాగంగా సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో దివ్య వృక్షాల ప్రాజెక్టు కోసం కేటాయించాలని టీటీడీ బోర్డు ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టు అమలుతో, ధ్వజస్తంభాల కోసం అవసరమైన దివ్య వృక్షాలను స్వయంగా పెంచే తొలి దేవాలయ సంస్థగా టీటీడీ దేశంలో చరిత్ర సృష్టించనుంది. దీని ద్వారా ఆగమ శుద్ధి, ఆధ్యాత్మిక పవిత్రత, పర్యావరణ బాధ్యత, సంస్థాగత స్వావలంబనను తరతరాలకు కొనసాగించగలుగుతామని టీటీడీ స్పష్టం చేసింది. కల్తీ నెయ్యి, నకిలీ పట్టు దుపట్టాలకు సంబంధించిన కేసుల నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న సేకరణ, నాణ్యత తనిఖీ వ్యవస్థలను బలోపేతం చేయాలని టీటీడీ భావిస్తోంది. నెయ్యి కల్తీ కేసుపై ప్రస్తుత దర్యాప్తులో సరఫరా గొలుసులో తీవ్రమైన లోపాలు వెల్లడయ్యాయని, నాణ్యత, జవాబుదారీతనం నిర్ధారించడానికి స్పష్టమైన, ఏకరీతి సేకరణ వ్యవస్థ అవసరాన్ని టీటీడీ ఆలోచన చేస్తోంది సేకరణలో లొసుగులను నిలిపివేయడానికి సమగ్ర సేకరణ మాన్యువల్ అవసరమని ట్రస్ట్ బోర్డు భావించిందని ఓ అధికారి తెలిపారు. థర్డ్ పార్టీ సర్టిఫికేషన్ విషయంలో భారత ఆహార భద్రత, ప్రమాణాల అథారిటీ నిబంధనలకు అనుగుణంగా స్పష్టంగా నిర్వచించిన విధానాలు, సరఫరా గొలుసులను బలోపేతం చేయాలని టీటీడీ భావించింది. కల్తీని, నాణ్యత లేని సామాగ్రిని అడ్డుకోవడం, ఆలయ సంబంధిత సేవలకు ఉపయోగించే పదార్థాలపై విశ్వాసాన్ని పునరుద్ధరించడం దీని లక్ష్యమని అధికారి తెలిపారు. కొత్త మాన్యువల్ ట్రస్ట్.. టీటీడీ చేసే అన్ని కొనుగోళ్లకు మార్గదర్శకంగా పనిచేస్తుంది. ఇది ఉత్పత్తి వివరణలు, నమూనా సేకరణ, నిర్వహణ, నాణ్యత తనిఖీలు, సరఫరా ఒప్పందాలు, డెలివరీ షెడ్యూల్‌లు, సరఫరాదారులకు సాంకేతిక, ఆర్థిక అర్హత ప్రమాణాలకు సంబంధించిన విధానాలను చెబుతుంది. టీటీడీ తీసుకురాబోయే కొత్త వ్యవస్థకు అంతర్గత ప్రయోగశాల పరీక్ష కోసం స్పష్టమైన ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలతో పాటు, తప్పనిసరి థర్డ్ పార్టీ ధృవీకరణ అవసరం. అన్ని సేకరణలు ఈబూంఎ, ఇతర వర్తించే నియమాలను కచ్చితంగా పాటించాలి. ఆలయ పూజలు, అన్నదానం, వసతి, ఇతర కార్యకలాపాల కోసం దాదాపు 300 రకాల సామాగ్రిని సేకరించడానికి టీటీడీ ప్రతి సంవత్సరం సుమారు రూ.700 కోట్లు ఖర్చు చేస్తుంది. నెయ్యి ఒక్కటే వార్షిక వ్యయం దాదాపు రూ.70 కోట్లు. గిడ్డంగి సామర్థ్యం సరిపోకపోవడం, ఆధునిక నిల్వ పద్ధతులు లేకపోవడంపై టీటీడీ బోర్డు ఆలోచన చేస్తోంది. ఎందుకంటే ఇది జాబితా నిర్వహణ, మెటీరియల్ నాణ్యత రెండింటికీ ప్రమాదాలను కలిగిస్తుంది. సంస్కరణల్లో భాగంగా క్లైమెట్ కంట్రోల్ స్టోరేజ్, శాస్త్రీయ జాబితా నిర్వహణ వ్యవస్థలు, ఉష్ణోగ్రత, తేమ, పరిశుభ్రత ఆటోమేటెడ్ పర్యవేక్షణ, డిజిటల్ ట్రాకింగ్ విధానాలు, అగ్ని మరియు ఆహార-భద్రత-అనుకూల మౌలిక సదుపాయాలతో కూడిన అదనపు గిడ్డంగి సౌకర్యాలను తీసుకురావాలని టీటీడీ భావిస్తోంది.

## తెరపైకి మంత్రివర్గ ప్రక్షాళన

విజయవాడ, డిసెంబర్ 16, రాష్ట్ర రాజకీయాల్లో మంత్రివర్గ ప్రక్షాళన అంశం మళ్లీ చర్చకు వచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండేళ్ల పాలన దిశగా అడుగులు వేస్తుండటంతో, ఈ సమయంలో మంత్రివర్గంలో మార్పులు ఉంటాయా లేదా అనే ఆసక్తి పార్టీ వర్గాల్లో పెరిగింది. చాలా మంది నేతలు ఈ అవకాశంపై ఆశలు పెట్టుకున్నారు. దాదాపు పది నుంచి పదిహేను మంది వరకు మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. వీరిలో అనుభవజ్ఞులైన సీనియర్లతో పాటు తొలిసారి అవకాశం కోసం ఎదురుచూస్తున్న జూనియర్లు కూడా ఉన్నారు. కొద్ది నెలల క్రితమే మంత్రివర్గంలో మార్పులు జరుగుతాయన్న ప్రచారం జోరుగా సాగింది. కొందరు మంత్రుల పనితీరుపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారన్న వార్తలు రావడంతో, వారిని తప్పించి కొత్తవారికి అవకాశం ఇస్తారనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో ఏర్పడింది. అయితే ఆ తర్వాత ఈ అంశం అనూహ్యంగా తెరమరుగైంది. అప్పటి నుంచి మంత్రివర్గ ప్రక్షాళనపై స్పష్టత రాకపోవడంతో నేతల్లో అయోమయం నెలకొంది. ఇప్పుడు మళ్లీ ఈ విషయం టిడిపి లో చర్చకు వస్తోంది. ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం నుంచి దక్షిణాంధ్రలోని చిత్తూరు వరకు పలువురు కీలక నాయకులు మంత్రి పదవి కోసం ఎదురు చూస్తున్నారు. ఎమ్మెల్యేలతో పాటు కొంతమంది ఎమ్మెల్సీలు కూడా ఈ రేసులో ఉన్నట్లు సమాచారం. పార్టీ కోసం కష్టపడ్డామని, తమకు అవకాశం ఇవ్వాలనే భావనతో వారు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. అయితే, ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి ఇప్పటివరకు పూర్తిగా దృష్టి పెట్టలేదన్న అభిప్రాయం ఉంది. అసలు ఈసారి మంత్రివర్గ ప్రక్షాళన ఉండకపోవచ్చన్న మాట కూడా పార్టీలో వినిపిస్తోంది. గతంలో 2014 నుంచి 2019 మధ్య కాలంలో ఒకసారి మాత్రమే చిన్నపాటి మార్పులు చేశారు. అప్పట్లో ఒకరిద్దరు మంత్రులను మార్చి మిగిలిన వారిని కొనసాగించారు. ఆ విధానమే ఇప్పుడు కూడా అనుసరించే అవకాశం ఉందని కొందరు నేతలు అంటున్నారు. వైసీపీ పాలనలో మొత్తం మంత్రివర్గాన్ని మార్చిన విధానం అప్పట్లో పెద్ద చర్చకు దారి తీసింది. ఒకరిద్దరిని తప్ప మిగిలిన వారందరినీ తొలగించి కొత్తవారిని తీసుకోవడం వల్ల శాఖల పనితీరుపై ప్రభావం పడిందన్న విమర్శలు వచ్చాయి. అదే పరిస్థితి మళ్లీ రాకూడదన్న ఆలోచనతో చంద్రబాబు వ్యవహరిస్తున్నారని పార్టీ వర్గాల అంచనా. ప్రస్తుతం ఒక మంత్రి పదవి ఖాళీగా ఉండగా, అవసరమైతే మరో రెండు లేదా మూడు స్థానాల్లో మాత్రమే మార్పులు చేసే అవకాశముందని చెబుతున్నారు. చివరికి ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాలి, కానీ ఆశావహుల ఎదురుచూపులు మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

## ప్రవంతి తప్పటడుగులు...

నెల్లూరు, డిసెంబర్ 16, పార్టీలు మారే రాజకీయ నేతలకు విలువ ఉండదు. అందులో ముఖ్యంగా ఒక స్థాయి నేతలకు పార్టీ మారితే అస్సలు పట్టించుకోరు. నెల్లూరు మేయర్ పొట్లూరి స్రవంతి కూడా ఇదే కోవలోకి వస్తారు. నెల్లూరు కార్పొరేషన్ లో జరిగిన ఎన్నికల్లో అన్ని డివిజన్లను వైసీపీ నాడు గెలుచుకుంది. సామాజికవర్గం కోణంలో పొట్లూరి స్రవంతిని నాడు జగన్ మేయర్ గా ఎంపిక చేశారు. నాడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనుచరులుగా ఉండే మేయర్ స్రవంతి, ఆమె భర్తకు ఆ పదవి లభించింది. తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో వారిద్దరూ కోటంరెడ్డి వెంట టీడీపీకి అనుకూలంగా మారారు. టీడీపీలో చేరారు. కానీ తర్వాత మొన్నటి శాసనసభ ఎన్నికల్లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి వ్యతిరేకంగా ఆదాల ప్రభాకర్ రెడ్డికి అనుకూలంగా ప్రచారం చేశారు. కానీ బ్యాడ్ లక్.. వైసీపీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తుందని భావిస్తే కూటమి ప్రభుత్వం కొలువు దీరింది. అయితే తాను గిరిజన మహిళ కావడంతో తన పదవికి ఎసరు ఉండదని నమ్మినట్లుంది. వైసీపీ అధికారం కోల్పోయిన వెంటనే తిరిగి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అంటే.. టీడీపీ చెంతకు చేరడానికి మొగ్గు చూపారు. కానీ కోటంరెడ్డి దగ్గరకు చేరనివ్వలేదు. దీంతో మేయర్ కొంత న్యూట్రల్ గానే ఉన్నారు. ఇప్పుడు మేయర్ రాజీనామా చేయాల్సి వచ్చిందంటే కారణం.. ఇటు టీడీపీ నేత కోటంరెడ్డి వద్ద నమ్మకాన్ని కోల్పోవడం... అటు వైసీపీ కార్పొరేటర్ల నుంచి కూడా సరైన మద్దతు లభించకపోవడమేనన్నది తెలుసుకోవాలి. ఎందుకంటే స్రవంతి వైసీపీలోనూ మళ్లీ చేరలేకపోయారు. ఇలా రెంటికి చెడ్డ రేవడిలా మారిపోయినట్లు కనిపిస్తుంది. తాజాగా మేయర్ పదవికి పొట్లూరి స్రవంతి రాజీనామా చేశారు. ఆ రాజీనామాను వెంటనే కలెక్టర్ ఆమోదించారు. ఈ నెల 18వ తేదీన అవిశ్వాసం చివరకు మేయర్ ఎన్నికకు దారితీసేలా ఉంది. తాత్కాలిక మేయర్ గా రూప్ కుమార్ యాదవ్ ను కలెక్టర్ నియమించారు. ఇప్పుడు కోటంరెడ్డి శ్రీధర్ పై ఎన్ని ఆరోపణలు చేసినా అవి చెల్లుబాటు కావు. విమర్శలకు వాల్యూ ఉండదు.

## జగన్ కు రోజా షాక్

తిరుపతి, డిసెంబర్ 16, వైసీపీ పార్టీలో ఫైర్ బ్రాండ్లలో మాజీ మంత్రి రోజా ఒకరు. జగన్మోహన్ రెడ్డి పట్ల వీర విధేయత ప్రదర్శించిన నేతల్లో కూడా ఆమె ముందుంటారు. అయితే ఇటీవల ఆమె పెద్దగా కనిపించడం లేదు. సహజంగానే సినీ పరిశ్రమకు చెందిన ఆమె బిజీగా ఉంటారు. అందుకే కనిపించడం లేదని అంత భావించారు. అయితే ఆమె హై కమాండ్ పై మనస్థాపంతోనే పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్నట్లు ప్రచారం మొదలైంది. అయితే రోజాపై ఇటువంటి ప్రచారం కొత్త కాదు. మొన్నటి ఎన్నికల ఫలితాల తర్వాత కూడా ఇదే తరహా ప్రచారం నడిచింది. ఆమె తమిళ చిత్ర పరిశ్రమ వైపు మళ్లీ వెళ్ళినట్లు.. అక్కడే స్థిరపడతారని టాక్ నడిచింది. రాజకీయాలు విడిచి పెడతారని కూడా విశ్లేషణలు వచ్చాయి. కానీ ఆమె తిరిగి తాడేపల్లి ప్యాలెస్ లో హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేశారు. కానీ ఇప్పుడు ఉన్నఫలంగా కనిపించడం లేదు. ఇటీవల జరిగిన పరిణామాలతోనే ఆమె కనిపించడం లేదని తెలుస్తోంది. చిత్తూరు జిల్లా నగిరి నుంచి రెండుసార్లు ప్రాతినిధ్యం వహించారు రోజా. రెండుసార్లు కూడా అతి కష్టం మీద గెలిచారు. 2019లో రాష్ట్రవ్యాప్తంగా జగన్ ప్రభంజనం ఇచ్చింది. ఆ సమయంలో సైతం నగిరి నుంచి తక్కువ మెజారిటీతో గెలిచారు రోజా. అయితే ఇందుకు సొంత పార్టీ నేతల వెన్నుపోటు కారణమని ఆమె ఆరోపించారు.



ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణం స్వీకారం చేయకముందే దీనిపైనే రోజా ఫిర్యాదు చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన కొత్త కాబట్టి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక పట్టించుకోలేదు. అయితే 2019 ఎన్నికల్లో గెలిచిన తర్వాత రోజాకు మంత్రి పదవి ఇవ్వలేదు. అందుకు సొంత పార్టీ నేతలే అడ్డుకున్నారని ఆమె కన్నీటి పర్యంతం అయ్యారు. విస్తరణలో మంత్రి పదవి వచ్చాక అందరి లెక్క తేల్చుతానని హెచ్చరించారు. అయితే ఐదేళ్లపాటు ఎమ్మెల్యేగా, ఆపై మంత్రిగా వ్యవహరించిన రోజా సొంత పార్టీ వారిని లెక్క చేయలేదన్న విమర్శ ఉంది. మొన్నటి ఎన్నికల్లో రోజాకుటిక్కెట్టు ఇవ్వొద్దని సొంత పార్టీ నేతలే కోరారు. కానీ జగన్మోహన్ రెడ్డి ఆమెపై ఎంతో నమ్మకం ఉంచి టికెట్ ఇచ్చారు. అయితే ఆమె ఘోరంగా ఓడిపోయారు. ఎన్నికల పోలింగ్ జరిగిన నాడే సొంత పార్టీ నేతలపై విమర్శలు చేశారు. తమ పార్టీ నేతలే ప్రత్యర్థి తో చేతులు కలిపారని ఆరోపించారు. అయినా సరే తానే గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. కానీ భారీ ఓట్ల తేడాతో ఓడిపోయారు. అప్పుడు కూడా అధినేత జగన్మోహన్ రెడ్డికి సొంత పార్టీ నేతలపై ఫిర్యాదు చేశారు. ఆయన పట్టించుకోలేదు. అయితే ఇటీవల నగిరి నియోజకవర్గంలో రెండు మండలాలు టిడిపి ఖాతాలో పడ్డాయి. వైసీపీ ఎంపీపీలపై అవిశ్వాసం పెట్టి టీడీపీ కైవసం చేసుకుంది. దీనిపై కూడా హై కమాండ్ కు ఫిర్యాదు చేశారు రోజా. సొంత పార్టీ నేతలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కానీ జగన్ పట్టించుకోకపోయేసరికి తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఇక రాజకీయాలు చేయడం వేస్ట్ అని.. వైసీపీలో కొనసాగడం కష్టమేనని తన అనుచరుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. మరి రోజా ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి

## వైసీపీ బలమా... బలహీనతా...

గుంటూరు డిసెంబర్ 16, రాజకీయాలు ఎప్పుడూ ఒకే విధంగా సాగవు. ఒక్కోసారి ఊహించని మలుపులు తిరుగుతాయి. పరిస్థితులను గమనిస్తూ సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకునే నాయకులే రాజకీయాల్లో నిలదొక్కుకుంటారు. కొందరు రాజకీయాలను ఒక పోరాటంగా చూస్తే, మరికొందరు దాన్ని ఒక వ్యూహాత్మక ఆటలా భావిస్తారు. గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లే క్రమంలో అవసరమైతే నిర్ణయాలను మార్చుకోవడం, పొత్తులు పెట్టుకోవడం సాధారణమే. కానీ వైసీపీ మాత్రం మొదటి నుంచీ తనదైన ఆలోచనా విధానంతో ముందుకు సాగుతోంది. వైసీపీ అధినాయకత్వం పొత్తుల రాజకీయాలకు దూరంగా ఉండాలని స్పష్టమైన నిర్ణయంతో ఉంది. ఇతర పార్టీలతో కలిసి వెళ్లడం కంటే ఒంటరిగా బరిలోకి దిగడమే తమ సిద్ధాంతమని ఆ పార్టీ నేతలు పలుమార్లు చెప్పారు. ఈ విధానం వల్లే దేశ రాజకీయాల్లో వైసీపీని ప్రత్యేకంగా చూస్తారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. దేశవ్యాప్తంగా చాలా పార్టీలు అవసరాన్ని బట్టి పొత్తులు పెట్టుకుని అధికారాన్ని సాధించాయి. అది తప్పు కాదని, రాజకీయాల్లో సాధారణ వ్యూహమేనని భావిస్తారు. అయినప్పటికీ వైసీపీ మాత్రం సింగిల్‌గా పోటీ చేయడమే తన గుర్తింపుగా కొనసాగిస్తోంది. కాలక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయ పరిస్థితులు బాగా మారాయి. ప్రస్తుతం రాష్ట్రంలో బలమైన ఎన్డీయే కూటమి అధికారంలో ఉంది. భవిష్యత్తులో 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మూడు ప్రధాన పార్టీలు తమ వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ పరిస్థితుల్లో వైసీపీ మళ్లీ ఒంటరిగానే బరిలోకి దిగాల్సి ఉంటుంది. ఇతర పార్టీలతో కలిసి వెళ్లే ఆలోచన ఆ పార్టీకి లేదనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. వామపక్షాలు, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ వంటి పార్టీలను కలుపుకుని వైసీపీ ఒక ప్రతిపక్ష కూటమిని ఏర్పాటు చేసే అవకాశం ఉందని కొందరు భావిస్తున్నారు. కానీ పార్టీ అధినాయకత్వం ఆ దిశగా ఆసక్తి చూపడం లేదని చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో 2029లో కూటమి రాజకీయాల ముందు వైసీపీ అవకాశాలు ఎలా ఉంటాయన్న అంశంపై పార్టీ లోపల కూడా ఆలోచనలు జరుగుతున్నాయట. ఇదే సందర్భంలో నెల్లూరు జిల్లా కు చెందిన మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యలు మళ్లీ చర్చకు వస్తున్నాయి. అప్పట్లో బీజేపీ తో పొత్తు పెట్టుకుని ఉండాల్సిందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇది ఒక్కరి మాట మాత్రమే కాదు, చాలామందిలో ఇలాంటి భావన ఉందని అంటున్నారు. కారణం కేంద్రంలో బీజేపీ బలంగా ఉండటం, ఆ పార్టీ మద్దతుతో రాష్ట్రంలో గెలుపు సులువవుతుందన్న అంచనా. అయితే బీజేపీతో పొత్తు పెట్టుకుంటే వైసీపీకి కొంత ఓటు బ్యాంకు దూరమవుతుందన్న భయం అధినాయకత్వంలో ఉందని ప్రచారం. మరోవైపు బీజేపీ కూడా వైసీపీతో కలిసి రావడానికి ఆసక్తి చూపడం లేదని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. చంద్రబాబు నాయుడు తో సన్నిహితంగా ఉండడానికే బీజేపీ ప్రాధాన్యం ఇస్తోందని, జాతీయ స్థాయిలో ఆయన పాత్ర కీలకమని ఆ పార్టీ భావిస్తోందని అంటున్నారు.

## ప్రతికూలతను..అనుకూలంగా మార్చుకొని


శ్రీకాకుళం డిసెంబర్ 16, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుయువ రాజకీయ నాయకుల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోడీఇద్దరి విశ్వాసాన్ని పొందిన నేతగా ఆయనకు పేరుంది. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం ఉండటంతో పాటు పార్లమెంటులో ఏ అంశంపైనైనా ధైర్యంగా, స్పష్టంగా మాట్లాడగల నైపుణ్యం ఆయనకు ఉంది. ఈ లక్షణాలే ఆయనకు నలభై ఏళ్ల వయసు కూడా రాకముందే కేంద్రంలోని కీలకమైన శాఖ బాధ్యతలు అప్పగించే స్థాయికి తీసుకెళ్లాయి. అలా ఆయనకు పౌర విమానయాన శాఖ బాధ్యతలు లభించాయిఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి వచ్చిన యువ నేతకు కేబినెట్ హోదా రావడంతో, ఇంత పెద్ద బాధ్యతను ఆయన సమర్థంగా నిర్వర్తించగలరా అన్న సందేహాలు మొదట్లో కొందరిలో కనిపించాయి. కానీ నెమ్మదిగా తన పనితీరుతో ఆ అనుమానాలను తగ్గిస్తూ ముందుకు సాగారు. ఈ క్రమంలోనే ఈ ఏడాది జూన్ నెలలో ఆయనకు పెద్ద సవాల్ ఎదురైంది. గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ సమీపంలో ఎయిర్ ఇండియా ( విమానం ప్రమాదానికి గురై సుమారు 250 మంది ప్రాణాలు కోల్పోవడం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటనలో సంస్థ నిర్లక్ష్యం ఉందనే ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి. అప్పట్లో విమానయాన రంగంపై ప్రభుత్వ పర్యవేక్షణ మరింత బలంగా ఉండాలన్న విమర్శలు వినిపించాయి. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపిస్తామని కేంద్ర మంత్రి హోదాలో రామ్మోహన్ నాయుడు స్పష్టంగా ప్రకటించారు. ఆ ఘటనపై రూమర్స్ తగ్గకముందే మరో పెద్ద సమస్య తలెత్తింది. ఇండిగో సంస్థకు సంబంధించిన వివాదాలు ఒక్కసారిగా జాతీయస్థాయిలో చర్చకు వచ్చాయి. దీనితో ప్రతిపక్షాలు మాత్రమే కాకుండా జాతీయ మీడియా కూడా ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించింది. పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండటంతో ఒకవైపు సభలో సమాధానాలు ఇవ్వడం, మరోవైపు మీడియాను ఎదుర్కోవడం, అదే సమయంలో సంబంధిత శాఖాపరమైన చర్యలు చేపట్టడం వల్ల ఆయన తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నారు. రామ్మోహన్ నాయుడు రాజకీయంగా ఇబ్బందుల్లో పడ్డారని, ఆయన పదవికే ముప్పు ఉందన్న ప్రచారం కూడా జరిగింది. అయితే ఈ దశలోనే తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు. పార్లమెంటులో ఇచ్చిన సమర్థవంతమైన సమాధానాలతో విమానయాన రంగం మోనోపలీ అవుతోందన్న ఆరోపణలకు తగిన వివరణ ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని దేశీయ విమానయాన రంగంలో సంస్కరణలు తీసుకువస్తున్నామని వివరించారు. ప్రయాణికుల భద్రత, సౌకర్యాలే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంగా చెప్పారుజాతీయ టీవీ చర్చల్లో కూడా ఆయన ధైర్యంగా తన వాదనలు వినిపించారు. ఫలితంగా విమర్శలు క్రమంగా తగ్గాయి. ఒక సంఘటన వల్ల వచ్చిన ప్రతికూలతను తనకు అనుకూలంగా మలుచుకోవడంలో ఆయన కొంతవరకు విజయవంతమయ్యారని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మంచి లేదా చెడు కారణమైనా, ఈ పరిణామాలతో దేశవ్యాప్తంగా ఆయన పేరు మరింతగా వినిపించింది. యువ కేంద్ర మంత్రిగా రామ్మోహన్ నాయుడు ముందున్న రోజుల్లో ఎలా రాణిస్తారన్న ఆసక్తి ఇప్పుడు మరింత పెరిగిందని చెప్పాలి.

## కామ్ గా కానిచ్చేస్తున్నారు...

కాకినాడ, డిసెంబర్ 16, జనసేన ఒకరకంగా సైలెన్స్ గా ఉంది. క్యాడర్ నుంచి నేతల వరకూ అందరూ నోటికి తాళం వేసుకున్నట్లే కనిపిస్తుంది. ఎవరు ఏమనుకున్నా ఇంతకు ముందు కనిపించిన జోష్ నేడు జనసేనలో కనిపించకపోవడం ప్రతి ఒక్కరూ పసిగట్టే ఉంటారు. ఎందుకంటే గత రెండేళ్ల నుంచి నామినేటెడ్ పదవుల విషయంలోనూ, నియోజకవర్గాల్లో తమను టీడీపీ నేతలు పట్టించుకోకపోవడం ఈ సైలెన్స్ కు ముఖ్యకారణమని చెప్పాలి. జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై ప్రత్యర్థులు చేసే విమర్శలకు కూడా ఎవరూ పెద్దగా స్పందించడం లేదు. గతంలో సోషల్ మీడియాలోనూ, వివిధ వేదికల ద్వారా పవన్ కల్యాణ్ పై ఈగవాలినా స్పందించే వారు నేడు పెదవి విప్పడానికి సిద్ధపడటం లేదు. ఈ విషయాన్ని పవన్ కల్యాణ్ గమనించి ఉండవచ్చు. గమనించినా పట్టించుకోకపోయి ఉండవచ్చు. నిన్న కాక మొన్న కోనసీమ కొబ్బరి విషయంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ నేతలు సీరియస్ గా స్పందించినా దానిని ఖండించడానికి మంత్రి నాదెండ్ల మనోహర్ మినహా మరొక నేత ముందుకు రాలేదు. అందులోనూ కోనసీమ నుంచి ఎవరూ ఖండించకపోవడం కూడా గమనించాల్సిన విషయం. ఇక సోషల్ మీడియాలోనూ పవన్ కు అనుకూలంగా పెద్దగా పోస్టులు కనిపించడం లేదు. గతంలో ఇరగబడి పోస్టులు పెట్టి తమ అభిమాన నేతపై మాట పడనివ్వకుండా చేసిన వారు సయితం ఇప్పుడు చేతులు కట్టుకుని కూర్చుని ఉండటం డేంజర్ సిగ్నల్స్ అని చెప్పాలి. 2024 ఎన్నికలకు ముందు.. తర్వాత జనసేనలో పరిస్థితులు మారిపోయాయి. పవన్ కల్యాణ్ తో పాటు ఇద్దరు మంత్రులను పక్కన పెడితే దాదాపు పద్దెనిమిది మంది శాసనసభ్యులున్నారు. ఇద్దరు ఎంపీలున్నారు. వారు కూడా నోరు మెదపడం లేదు. అలాగే కొందరు కరడు గట్టిన జనసేన క్యాడర్ గతంలో సోషల్ మీడియాలో యాక్టివ్ గా కనిపించేవారు. కానీ రెండేళ్ల నుంచి తమను పట్టించుకోకపోవడం, తమ గోడు వినేవారు పార్టీలో లేకపోవడంతో క్యాడర్ నుంచి లీడర్ల వరకూ ఒకరకమైన నైరాశ్యం అలుము కుంది. ఇప్పటికైనా ఈ సంకేతాలను పవన్ కల్యాణ్ గమనించి ఒకింత క్యాడర్ కు చేరువయ్యే కార్యక్రమాలను చేపట్టాలి. అలాగే వారికి భరోసా ఇచ్చేలా వారితో సమావేశమవ్వాలి. లేకుంటే వచ్చే ఎన్నికల నాటికి పరిస్థితి మరింత తీవ్రమయ్యే అవకాశాలున్నాయని జనసేన నేతలే ఆందోళన చెందుతున్నారు.

## మార్చిలో శ్రీవారి దర్శనాల కోటా విడుదల

హైదరాబాద్, డిసెంబర్ 16 : 2026 మార్చి నెలకు సంబంధించి శ్రీవారి వివిధ దర్శనాలు, గదుల కోటా షెడ్యూల్‌ను టీటీడీ సోమవారం ప్రకటించింది. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన మార్చి కోటాను ఈనెల 18 ఉద యం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్టు వెల్లడించింది. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఈనెల 20 ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నవెూదు చేసుకోవాలని సూచించింది. 20 నుంచి 22న మధ్యాహ్నం 12 గంటల్లోపు డబ్బులు చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయని



పేర్కొన్నది. 22న ఆర్జిత సేవా టికెట్లు, 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్ల కోటా విడుదల చేయనున్నట్టు తెలిపింది. 24న ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రవేశదర్శన టికెట్ల కోటా ఆన్‌లైన్‌లో విడుదల చేస్తామని వెల్లడించింది. గదుల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్టు పేర్కొన్నది.

ఇయ్యాల తెలంగాణ





# రూ.7కోట్లకు వెంకటేశ్ అయ్యర్‌ను కొనుగోలు చేసిన ఆర్‌సీబీ..! మళ్లీ ముంబయికి డికాక్..!

ఐపీఎల్ వేలం 2026 సీజన్‌కు ముందు మంగళవారం అబుదాబి వేదికగా మినీ వేలం మొదలైంది. పది జట్లలో 77 స్లాట్స్ ఖాళీగా ఉండగా.. వేలంలో 350 మంది క్రికెటర్లు తమ అదృష్టాన్ని అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ జాబితాలో భారత జట్టు ఆటగాళ్లు పృథ్వీ షా, సర్ఫరాజ్ ఖాన్, వెంకటేశ్ అయ్యర్‌తో పాటు కామెరాన్ గ్రీన్ వంటి విదేశీ ఆటగాళ్లు సైతం ఉన్నారు. మినీ వేలం కోసం క్రికెటర్లు రిజిస్ట్రేషన్ చేసుకోగా.. 350 మంది క్రికెటర్లతో షార్ట్‌లిస్ట్ చేశారు. వీరిని వివిధ వర్గాలుగా విడదీశారు. మొత్తంలో 16 క్యాప్డ్ ఇండియన్ ప్లేయర్స్ (జాతీయ జట్టుకు ఆడిన ప్లేయర్స్), 98 మంది క్యాప్డ్



ఓవర్సీస్ (జాతీయ జట్టుకు ఆడిన విదేశీ ప్లేయర్లు) ఉన్నారు. ఇక అన్‌క్యాప్డ్ పేయర్ల విషయానికి వస్తే 230 మంది అన్‌క్యాప్డ్ భారత ఆటగాళ్లు, 14 మంది అన్‌క్యాప్డ్ ఓవర్సీస్ ప్లేయర్స్ వేలంలో ఉన్నారు. వీరితో పాటు అసోసియేట్ దేశానికి చెందిన ఒక క్రికెటర్ సైతం వేలంలో తన అదృష్టాన్ని పరీక్షించుకున్నాడు. ఇప్పటి వరకు జరిగిన వేలంలో ఆస్ట్రేలియా ప్లేయర్ కామెరాన్ గ్రీన్ అత్యధికంగా రూ.25.20 కోట్లకు కోల్‌కతా నైట్ రైడర్స్ కొనుగోలు చేసింది. దాంతో ఐపీఎల్‌లో అత్యధిక ధరకు అమ్ముడయిన విదేశీ ఆటగాడిగా గ్రీన్ నిలిచాడు. ఆ తర్వాత వెంకటేశ్ అయ్యర్‌ను బెంగళూరు రాయల్ చాలెంజర్స్ రూ.7కోట్లకు కొనుగోలు చేసింది. వెంకటేశ్ అయ్యర్ కోసం కేకేఆర్, ఆర్‌సీబీ పోటీపడ్డాయి. చివరకు ఆర్‌సీబీ రూ.7కోట్లకు తీసుకుంది. ఆల్‌రౌండర్ల జాబితాలో వేలానికి వచ్చిన గస్ అట్కిన్సన్, రచిన్ రవీంద్ర, లియామ్ లివింగ్ స్టోన్ ప్రస్తుతం అమ్ముడవలేదు. రూ.2కోట్ల బేస్ ప్రైజ్ వేలంలోకి వచ్చిన ముగ్గురిని తీసుకునేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపించలేదు. అలాగే, రూ.1కోటి బేస్ ప్రైజ్‌తో వచ్చిన వియాన్ ముల్డర్‌ను సైతం ఏ జట్టు తీసుకోలేదు. శ్రీలంక ఆటగాడు వనిందు హసరంగాను రూ.2కోట్ల బేస్ ప్రైజ్‌కు లక్నో జట్టు తీసుకుంది. దీపక్ హుడా (రూ.75 లక్షలు)ని తీసుకునేందుకు జట్లు ఆసక్తి చూపించలేదు. దక్షిణాఫ్రికా ఓపెనర్ క్వింటన్ డికాక్‌ను రూ.కోటి బేస్ ప్రైజ్‌తో ముంబయి ఇండియన్ కొనుగోలు చేసింది. కేఎస్ భరత్ 7.5 మిలియన్ డాలర్లకు వేలంలోకి వచ్చినా.. ఫ్రాంచైజీలు కొనుగోలు చేయలేదు. ఈ ఆటగాడిని తీసుకునేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపించలేదు. రూ.1.50కోట్ల బేస్‌ప్రైజ్‌తో వేలంలోకి వచ్చిన ఆఫ్ఘన్ ప్లేయర్ రహమనుల్లా గుర్బాజ్‌ను ఏ జట్టు కొనుగోలు చేయలేదు. అలాగే, రూ.2కోట్ల బేస్‌ప్రైజ్‌కు బెన్ డకెట్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ కొనుగోలు చేసింది. ఫిల్ అలెన్‌ను రూ.2కోట్ల బేస్ ప్రైజ్‌కు కేకేఆర్ కొనుగోలు చేసింది. దాదాపు రూ.2కోట్ల బేస్ ప్రైజ్‌తో వేలానికి వచ్చిన న్యూజిలాండ్ బౌలర్ మ్యాట్ హెన్రీ అమ్ముడవలేదు. రూ.కోటితో వేలానికి వచ్చిన ఆకాశ్ దీప్ సైతం వేలంలో ఎవరూ కొనలేదు. రూ.2కోట్లకు న్యూజిలాండ్ బౌలర్ జాకబ్ డఫీని ఆర్‌సీబీ కొనుగోలు చేసింది. 7.5 మిలియన్లకు వేలానికి వచ్చిన శివమ్ మావి అమ్ముడవలేదు. జెరాల్డ్ కొయెట్జీ రూ.2కోట్లతో వేలంలోకి రాగా ఎవరూ కొనుగోలు చేయలేదు. ఇక శ్రీలంక బౌలర్ మతీషా పతిరానా కోసం ఢిల్లీ-లక్నో జట్లు పోటీపడుతున్నాయి. రూ.2కోట్ల బేస్ ప్రైజ్‌తో వేలంలోకి రాగా.. ఇప్పటి వరకు బిడ్ రూ.16కోట్లు దాటింది. దాంతో పోటీ ఆసక్తికరంగా మారింది.

# కామెరాన్ గ్రీన్‌ను రికార్డు ధరకు కొనుగోలు చేసిన కేకేఆర్.. హైఎస్ట్ ధర పలికిన విదేశీ ఆటగాడిగా రికార్డు..!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 మినీ వేలం ప్రారంభమైంది. వేలం ప్రారంభానికి ముందు ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ ప్రారంభోపన్యాసం చేశారు. ఆ తర్వాత ఐపీఎల్ వేలం మొదలు కాగా.. మొదట రూ.2కోట్ల బేస్ ప్రైజ్‌తో జాక్ ఫ్రేజర్ మెక్‌గర్క్ వేలానికి వచ్చాడు. అతన్ని కొనుగోలు చేసేందుకు ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపించలేదు. ఆ తర్వాత డేవిడ్ మిల్లర్ వేలానికి రాగా.. ఢిల్లీ క్యాపిటల్స్ రూ.2కోట్ల బేస్ ప్రైజ్‌కు అతన్ని దక్కించుకుంది. టీమిండియా మాజీ ఆటగాడు, పృథ్వీ షా వేలంలోకి రాగా.. ఫ్రాంచైజీలు అతన్ని పట్టించుకోలేదు. రూ.75లక్షల బేస్ ప్రైజ్‌తో వేలంలోకి రాగా.. అతని వైపు ఆసక్తిని చూపించలేదు. ఆ తర్వాత రూ.కోట్ల బేస్ ప్రైజ్‌తో వేలానికి వచ్చిన డెవాన్ కాన్వేని సైతం పట్టించుకోకపోవడంతో అమ్ముడుపోలేదు. ఆ తర్వాత వేలానికి వచ్చిన కామెరాన్ గ్రీన్ రూ.2కోట్ల బ్రేస్ ప్రైజ్‌తో వేలంలోకి వచ్చాడు.



ప్రారంభంలో ముంబయి ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్ అతన్ని తీసుకునేందుకు ఆసక్తిని చూపించారు.ఆ తర్వాత కోల్‌కతా నైట్‌రైడర్స్ పోటీ పడింది. కేకేఆర్, రాజస్థాన్ రాయల్స్ సైతం పోటీపడ్డాయి. దాంతో రూ.13కోట్ల వరకు ధర పెరగ్గా.. ఆ తర్వాత సీఎస్‌కే సైతం వేలంలోకి ఎంట్రీ ఇచ్చింది. చెన్నై, కేకేఆర్ మధ్య పోటీలు రసవత్తరంగా సాగింది. చివరకు కేకేర్ కామెరాన్ గ్రీన్‌ను రూ.25.20కోట్ల కొనుగోలు చేసింది. ఇప్పటి వరకు జరిగిన వేలాల్లో అత్యధిక ధరను దక్కించుకున్న మూడో ప్లేయర్‌గా ఆస్ట్రేలియా ప్లేయర్ నిలిచాడు. వేలంలో అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రిషబ్ పంత్ నిలిచాడు. పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ జట్టు రూ.27కోట్లకు దక్కించుకుంది. పంజాబ్ కింగ్స్ లెవెన్ జట్టు రూ.26.75కోట్లకు శ్రేయాస్ అయ్యర్‌ను కొనుగోలు చేసింది. తాజాగా కామెరూన్ గ్రీన్ రూ.25.20 కోట్ల ధరతో మూడో స్థానంలో నిలిచాడు. అయితే, అత్యధిక ధరకు అమ్ముడయిన విదేశీ ఆటగాడిగా గ్రీన్ నిలిచాడు. ఇదిలా ఉండగా.. గ్రీన్ తర్వాత వేలంలోకి వచ్చిన ముంబయి ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్‌ను తీసుకునేందుకు జట్లు ఆసక్తి చూపించకపోవడంతో అమ్ముడుపోలేదు.

# ఆ అమ్మాయి కారణంగానే టీమ్ నుంచి ఔటయ్యా!: షాకింగ్ నిజం చెప్పిన శిఖర్ ధావన్

భారత క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ ఓపెనర్లలో శిఖర్ ధావన్ ఒకరు. భారత క్రికెట్ దిగ్గజం, డాషింగ్ ఓపెనర్ శిఖర్ ధావన్ తన సుదీర్ఘ కెరీర్‌కు సంబంధించిన అనేక రహస్యాలను, మనోభావాలను పంచుకుంటూ తాజాగా తన ఆత్మకథ 'ది వన్: క్రికెట్, మై లైఫ్ అండ్ మోర్'ను విడుదల చేశారు. ఈ పుస్తకంలో శిఖర్ ధావన్ తన తొలి యవ్వనంలో ఒక బ్రిటీష్ గర్ల్‌ఫ్రెండ్‌తో ఉన్న ప్రేమాయణం కారణంగా తన క్రికెట్ కెరీర్‌కు ఎలా నష్టం వాటిల్లిందో చెబుతూ ఓ షాకింగ్ సంఘటనను వెల్లడించారు.ో ఉన్నప్పుడు జరిగిన ఓ సంఘటన తన కెరీర్‌ను మలుపు తిప్పిందని తెలిపారు. శిఖర్ ధావన్ ఆ సమయంలో ఒక బ్రిటిష్ గర్ల్‌ఫ్రెండ్ (ఎలెన్) ప్రేమలో మునిగిపోయారు. ఆమెతో ఎక్కువ సమయం గడపడం, పూర్తి దృష్టిని ఆటపై పెట్టకపోవడం వల్ల ఆయన ఆటతీరు తీవ్రంగా దెబ్బతింది. వ్యక్తిగత జీవితం కారణంగా ఫామ్ కోల్పోవడం వల్ల శిఖర్ ధావన్ ప్రదర్శన నిలకడగా




లేకపోయింది. ఆస్ట్రేలియాలో ఉన్నప్పుడు శిఖర్ ధావన్ తన గర్ల్‌ఫ్రెండ్‌తో కలిసి హోటల్ లాబీలో తిరుగుతుండగా ఒక సీనియర్ సెలెక్టర్ చూశారు. సెలెక్టర్ ఆ సమయంలో ఏమీ అనకపోయినా, ధావన్ ఫామ్ కోల్పోయి వరుసగా విఫలం కావడంతో, టీమ్ మేనేజ్‌మెంట్ దీనిని ఒక కారణంగా పరిగణించి అతనికి అవకాశాలు తగ్గించింది. తత్ఫలితంగా ధావన్ జట్టు నుంచి తప్పించబడ్డారు. ఆ రోజుల్లో ఆట కంటే తన వ్యక్తిగత జీవితానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చానని, దాని ఫలితాన్ని అనుభవించానని శిఖర్ ధావన్ పరోక్షంగా అంగీకరించారు. అయితే ఆ గడ్డు కాలాన్ని దాటి, కేవలం ఆటపై దృష్టి సారించడం ద్వారానే తాను టీమిండియాలోకి అద్భుతమైన పునరాగమనం చేయగలిగానని ధావన్ పేర్కొన్నారు. శిఖర్ ధావన్ ఆత్మకథలో తన వ్యక్తిగత జీవితంలోని ఇబ్బందుల గురించి, అలాగే తన సన్నిహిత మిత్రుడు విరాట్ కోహ్లీ గురించి కూడా మాట్లాడారు. విరాట్ కోహ్లీ అంకితభావం, క్రమశిక్షణ, ఫిట్‌నెస్ అద్భుతమని ధావన్ ప్రశంసించారు. కోహ్లీ ఎంతకాలం ఆడతాడు అనేది పూర్తిగా అతని ఆరోగ్యకరమైన మనస్సుపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. అంతర్జాతీయ క్రికెట్‌లో విరాట్ కోహ్లీ తప్పక 100 సెంచరీల మైలురాయిని చేరుకోవాలని ధావన్ ఆకాంక్షించారు. ఈ పుస్తకం ద్వారా, శిఖర్ ధావన్ ఒక క్రికెటర్‌గా, ఒక వ్యక్తిగా తాను ఎదుర్కొన్న ఎత్తుపల్లాలు, తీసుకున్న పాఠాలు, క్రీడా జీవితంలో వ్యక్తిగత జీవితం ఎంత కీలక పాత్ర పోషిస్తుందో అభిమానులకు వివరించారు.

# కేకేఆర్ జట్టులోకి శ్రీలంక ఫాస్ట్ బౌలర్.. రూ.18కోట్లు పలికిన మతీషా పతిరానా..!




ఐపీఎల్ 2026 వేలం అబుదాబి వేదికగా రసవత్తరంగా సాగుతున్నది. 77 స్లాట్స్ కోసం భారత, విదేశీ క్రికెటర్లు పోటీపడుతున్నారు. ఇప్పటి వరకు సాగిన వేలంలో అత్యధికంగా ఆస్ట్రేలియా క్రికెటర్ కామెరాన్ గ్రీన్ అత్యధికంగా రూ.25.20 కోట్లకు కోల్‌కతా నైట్ రైడర్స్ కొనుగోలు చేసింది. దాంతో ఐపీఎల్‌లో అత్యధిక ధరకు అమ్ముడయిన విదేశీ ఆటగాడిగా గ్రీన్ నిలిచాడు. శ్రీలంక ఫాస్ట్ బౌలర్ మతీషా పతిరానా కోసం పలు జట్లు పోటీపడ్డాయి. రూ.2కోట్ల బేస్ ప్రైజ్‌తో వేలంలోకి వచ్చిన ఈ ఫాస్ట్ బౌలర్ కోసం ఢిల్లీ, లక్నో జట్లు పోటీపడ్డాయి. ఇరు జట్లు రూ.13కోట్ల వరకు వెళ్లాయి. మధ్యలో కేకేఆర్ సైతం ఎంట్రీ ఇచ్చింది. అదే సమయంలో సీఎస్‌కే సైతం ఆసక్తిని మళ్లీ జట్టులోకి తీసుకునేందుకు ఆసక్తి చూపింది.రూ15కోట్లకు బిడ్ వేసింది. కేకేఆర్ రూ.16కోట్లకు కొనుగోలు బిడ్ వేసింది. అయితే, లక్నో ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. కోల్‌కతా రూ.18కోట్లకు వేలంలో దక్కించుకొని తమ జట్టులో చేర్చుకుంది. ఐపీఎల్ వేలంలో ఇప్పటికే కామెరూన్ గ్రీన్‌ను రికార్డు ధరకు దక్కించుకున్న కేకేఆర్ తాజాగా.. శ్రీలంక ఫాస్ట్‌బౌలర్‌ను సైతం రూ.18కోట్లకు కొనుగోలు చేసి అందరినీ షాక్‌కు గురి చేసింది. మిచెల్ స్టార్క్ స్థానాన్ని భర్తీ చేసేందుకు కేకేఆర్ డెత్ బౌలర్‌ను జట్టులోకి తీసుకోవాలని భావించింది. దాంతో పతిరానా కోసం తీవ్రంగా పోటీ పడింది. డెత్ ఓవర్లలో పతిరానా దిట్ట. యార్కర్లు వేయడంలో స్పెషలిస్ట్. అందుకే ఈ లంక బౌలర్‌ను బేబీ మలింగగా పిలుస్తుంటారు. పతిరానా గతంలో చెన్నై తరఫున నిలడగా రాణించాడు. మతీషా పతిరానా ఐపీఎల్‌లో 32 మ్యాచుల్లో 1016 పరుగులు చేయడంతో పాటు 47 వికెట్లు పడగొట్టాడు.

# 121 బంతుల్లోనే డబుల్ సెంచరీ: చరిత్ర సృష్టించిన అభిజ్ఞాన్ కుందు!



: దుబాయ్‌లోని సెవెన్స్ స్టేడియం వేదికగా మలేషియాతో జరిగిన మ్యాచ్‌లో భారత యువ కెరటం అభిజ్ఞాన్ కుందు వీరవిహారం చేశాడు. కేవలం 121 బంతుల్లోనే డబుల్ సెంచరీ పూర్తి చేసి స్టేడియంలో ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపించాడు. టాస్ గెలిచిన మలేషియా తొలుత బౌలింగ్ ఎంచుకోగా.. భారత ఇన్నింగ్స్ 5వ స్థానంలో క్రీజులోకి వచ్చిన కుందు.. ఆరంభం నుంచే ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 80 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసిన అభిజ్ఞాన్ కుందు.. ఆ తర్వాత మరింత వేగంగా ఆడి డబుల్ సెంచరీ మార్కును చేరుకున్నాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌తో అండర్-19 ఆసియా కప్ చరిత్రలో డబుల్ సెంచరీ బాదిన తొలి భారతీయ బ్యాటర్‌గా అభిజ్ఞాన్ కుందు రికార్డు సృష్టించాడు. మొత్తం 125 బంతులు ఎదుర్కొన్న కుందు.. 209 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇందులో 16 ఫోర్లు, 9 భారీ సిక్సర్లు ఉన్నాయి. అంతకుముందు యూఏఈపై వైభవ్ సూర్యవంశీ నెలకొల్పిన 171 పరుగుల అత్యధిక స్కోరు రికార్డును కుందు తుడిచిపెట్టేశాడు. కుందు విధ్వంసానికి తోడు వేదాంత్ త్రివేది (90), వైభవ్ సూర్యవంశీ (50) కూడా రాణించడంతో భారత్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 408 పరుగుల భారీ స్కోరును సాధించింది.అయితే ఈ అద్భుత ప్రదర్శన విషయంలో ఒక సాంకేతిక పరమైన చిక్కు ఉంది. మలేషియా క్రికెట్ జట్టు ఐసీసీలో పూర్తి స్థాయి సభ్యత్వం లేని జట్టు కావడం వల్ల, ఈ మ్యాచ్‌కు అధికారిక 'యూత్ వన్డే' హోదా లభించదు. దీని కారణంగా కుందు సాధించిన ఈ డబుల్ సెంచరీ రికార్డు పుస్తకాల్లో అధికారికంగా నమోదు కాదు. గతంలో పాకిస్థాన్‌కు చెందిన సమీర్ మిన్హాస్, బంగ్లాదేశ్‌కు చెందిన సౌమ్య సర్కార్ కూడా ఇలాగే డబుల్ సెంచరీలు చేసినప్పటికీ.. అవి కూడా అధికారిక రికార్డుల్లోకి ఎక్కలేదు.ముంబైకి చెందిన 17 ఏళ్ల ఈ యువ కెరటం ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనలో కూడా రెండు అర్ధశతకాలతో ఆకట్టుకున్నాడు. ఇప్పటివరకు ఆడిన 10 అండర్-19 వన్డేల్లో కుందు 65 సగటుతో 391 పరుగులు చేసి అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. నేడు జరుగుతున్న ఐపీఎల్ 2026 వేలంలో కూడా ఇటువంటి యువ ఆటగాళ్ల కోసం ఫ్రాంచైజీలు పోటీ పడే అవకాశం ఉంది. అధికారిక రికార్డులతో సంబంధం లేకుండా, కుందు చూపిన ఈ ప్రతిభ ప్రపంచ క్రికెట్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

# రీల్స్ చేస్తే ఐపీఎల్ ఆఫర్ వస్తుందా? ఈ కుర్రాడు చేసి చూపించాడు!!

సోషల్ మీడియా ప్రభావం సామాన్యుల జీవితాలను ఎలా మారుస్తుందో చెప్పడానికి ఈ కుర్రాడి కథే ఓ నిదర్శనంగా నిలిచింది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేస్తూ కేవలం తన బౌలింగ్ వీడియోలతో ఐపీఎల్ వరకు చేరుకున్నాడు ఓ అద్భుతమైన లెగ్ స్పిన్నర్. ఒక్కటంటే ఒక్క ప్రొఫెషనల్ మ్యాచ్ కూడా ఆడకుండానే నేడు ఐపీఎల్ 2026 మినీ వేలంలోకి అడుగుపెడుతున్న ఆ కుర్రాడే ఇజాజ్ సావరియా.కేవలం 20 ఏళ్ల వయసున్న ఇజాజ్ సావరియా కథ ఓ సినిమాను తలపిస్తుంది. ఎటువంటి ఫస్ట్ క్లాస్ క్రికెట్ లేదా పెద్ద మ్యాచ్‌లు ఆడిన అనుభవం లేకపోయినా, అతని పేరు నేడు అబుదాబిలో జరిగే వేలం జాబితాలో 265వ నంబర్ వద్ద ఉంది. ఈ స్థాయికి ఇజాజ్ సావరియా



చేరుకోవడం వెనుక ఓ ఆసక్తికరమైన ప్రయాణం ఉంది.ఇజాజ్ సావరియా ఇన్‌స్టాగ్రామ్ లో తన బౌలింగ్ ప్రాక్టీస్ వీడియోలను రీల్స్ రూపంలో పోస్ట్ చేసేవాడు. ఇంగ్లాండ్ స్టార్ లెగ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ కంట ఈ వీడియోలు పడ్డాయి. ఇజాజ్ బౌలింగ్ యాక్షన్, నైపుణ్యం నచ్చిన ఆదిల్ రషీద్, అతని పోస్ట్ పై పాజిటివ్‌గా కామెంట్ చేశాడు. ఆ ఒక్క కామెంట్ ఇజాజ్‌ను ఓవర్‌నైట్ వైరల్ చేసింది. ఆ తర్వాత ఆదిల్ రషీద్‌తో ఇజాజ్ వ్యక్తిగతంగా కూడా మాట్లాడి తన నైపుణ్యాలను మెరుగుపరుచుకున్నాడు.



# సినిమా



## కాంతార 2 తెచ్చిన అదృష్టం.. అక్కడ కూడా కలిసొస్తుందా?



సినిమా ఇండస్ట్రీలో సెలబ్రిటీలకు అదృష్టం ఎప్పుడు ఎలా తలుపు తడుతుందో చెప్పడం అసాధ్యం. కొంతమంది ఇండస్ట్రీలోకి వచ్చి ఏళ్ళ తరబడి సినిమాలు చేస్తున్నా.. రాణి అదృష్టం.. ఇంకొంతమందికి ఒకటి రెండు చిత్రాలతోనే కాదు ఓవర్ నైట్ లోనే వారికి స్టార్ స్టేటస్ లభిస్తూ ఉంటుంది.. ఇంకొంతమందికి ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన అతి తక్కువ సమయంలోనే ఏకంగా పాన్ ఇండియా స్టేటస్ లభించడమే కాకుండా వారికి అన్ని భాష ఇండస్ట్రీలు కూడా పెద్దపీట వేస్తాయనడంలో సందేహం లేదు.ఇకపోతే అలా ఒక్క సినిమాతో ఓవర్ నైట్ లోనే స్టార్ స్టేటస్ ను సొంతం చేసుకొని అందరి దృష్టిని తన వైపు తిప్పుకుంది రుక్మిణి వసంత్కన్నడ ఇండస్ట్రీకి చెందిన ఈమె అక్కడే పలు చిత్రాలలో నటించి.. తెలుగులో హీరో నిఖిల్ సిద్ధార్థ్ నటించిన అప్పుడో ఇప్పుడో ఎప్పుడో అనే చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది. అయితే ఈ సినిమా పెద్దగా ప్రేక్షకులను ఆకట్టుకోలేదు. ఇటీవల శివ కార్తికేయన్ తో మదరాసి అనే సినిమా చేసింది కానీ ఇది కూడా పెద్దగా మెప్పించలేదు. తర్వాత ప్రముఖ కన్నడ స్టార్ హీరో కం డైరెక్టర్ రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో కాంతార సినిమా ప్రీక్వెల్ కాంతార చాప్టర్ 2 రిలీజ్ చేశారు. ఈ సినిమాలో కనకావతి పాత్రలో తన అద్భుతమైన నటనతో విమర్శకుల ప్రశంసలు కూడా సొంతం చేసుకుంది. యువరాణి పాత్రలో ఒదిగిపోయిన రుక్మిణి వసంత్.. కొన్ని సన్నివేశాలలో హీరో రిషబ్ శెట్టిని కూడా నటనలో డామినేట్ చేసింది అంటే.. ఇక తన నటనతో ఆమె ఏ రేంజ్ లో ఆడియన్స్ ను మెప్పించిందో అర్థం చేసుకోవచ్చు.అలాంటి ఈమె ప్రస్తుతం ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కాంబినేషన్లో వస్తున్న మరో పాన్ ఇండియా చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కూడా శరవేగంగా జరుగుతుండగా.. వచ్చే ఏడాది విడుదల కాబోతోంది. ఇదిలా ఉండగా ఇప్పుడు మరో లక్కీ ఛాన్స్ కొట్టేసింది రుక్మిణి వసంత్. ఏకంగా బాలీవుడ్ కి పయనం అవుతోంది.అసలు విషయంలోకి వెళ్తే కాంతార 2 సినిమాతో భారీ అదృష్టాన్ని, పాపులారిటీని సొంతం చేసుకున్న రుక్మిణి వసంత్ ఇప్పుడు బాలీవుడ్లోకి అడుగుపెట్టనున్నట్లు సమాచారం. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న రుక్మిణి వసంత్ మాట్లాడుతూ..” హిందీ నాకు చిన్నప్పటి నుంచి సుపరిచితమే. బాలీవుడ్ లో కూడా మూవీ గురించి చర్చలు జరుగుతున్నాయి. దేవుడి దయతో త్వరలోనే ఆ పనిని కూడా ప్రారంభిస్తానని అనుకుంటున్నాను” అంటూ అసలు విషయాన్ని చెప్పుకొచ్చింది. మొత్తానికైతే బాలీవుడ్ లోకి తొలి అడుగు వేయబోతున్న రుక్మిణి వసంత్ కి సౌత్ ఇండస్ట్రీలో లాగే బాలీవుడ్ లో కూడా అదృష్టం వరిస్తుందా ? అనే కామెంట్లు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ ఈమె నటించబోయే తొలి బాలీవుడ్ సినిమా కూడా విజయం సాధించింది అంటే ఇక అమ్మడి రేంజ్ భారీగా పెరిగిపోతుందనడంలో సందేహం లేదు. అంతేకాదు అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకునే హీరోయిన్స్ జాబితాలోకి కూడా చేరిపోతుంది అని అభిమానులు కామెంట్లు వ్యక్తం చేస్తున్నారు. మరి రుక్మిణి వసంత్ అదృష్టం ఎలా ఉండనుందో తెలియాలి అంటే ఆ మూవీకి సంబంధించిన పూర్తి వివరాలతో పాటు సినిమా ఫలితం కోసం కూడా ఎదురు చూడాల్సిందే.

## అప్పన్న దర్శనానికి శ్రీలీల.. ఎంత క్యూట్ గా ఉందో!



యంగ్ హీరోయిన్ శ్రీలీల.. ఇప్పుడు పలు సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఆయా చిత్రాల షూటింగ్స్ తో బిజీగా ఉన్నప్పటికీ.. పర్సనల్ లైఫ్ ను చక్కగా బ్యాలెన్స్ చేసుకుంటూ ఉంటారు. ప్రైవేట్ ఈవెంట్స్ కు అటెండ్ అవుతూ సందడి చేస్తుంటారు. రీసెంట్ గా ఉత్తరాంధ్ర వెళ్లిన శ్రీలీల.. ఆలయాల సందర్శనతో బిజీ బిజీగా గడిపారు. విజయనగరం జిల్లాలోని రాజాంలో ఒక షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో పాల్గొని సందడి చేసిన శ్రీలీల.. ఆ తర్వాత విశాఖపట్నం చేరుకుని వివిధ గుళ్లకు వెళ్లి దైవ దర్శనం చేసుకున్నారు. ముందుగా.. విశాఖ ఇలవేల్పు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి వెళ్లి దర్శించుకున్నారు. ఆ తర్వాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడి నుంచి సింహాచలం వెళ్లి అక్కడ శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామిని దర్శనం చేసుకున్న శ్రీలీల.. ఆలయంలోని కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అంతరాలయంలో అర్చకులు అష్టోత్తరం పూజ నిర్వహించి వేద ఆశీర్వచనం అందజేశారు. సంప్రదాయం ప్రకారం ప్రసాదం, శేష వస్త్రాలు ఆలయ అధికారులు అందజేశారు. అందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఆలయాల సందర్శన సమయంలో అచ్చ తెలుగింటి ఆడపడుచుగా శ్రీలీల కనిపించారు. బ్లూ కలర్ శారీలో చాలా అందంగా కనిపిస్తున్నారని చెప్పాలి. దీంతో సో క్యూట్ మేడమ్ అంటూ నెటిజన్లు, సినీ ప్రియులు కామెంట్లు పెడుతున్నారు.ఇక శ్రీలీల సినిమాల విషయానికొస్తే.. రీసెంట్ గా ఆమె టాలీవుడ్ లో మాస్ జాతరతో సందడి చేయగా.. ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ ను కంప్లీట్ చేశారు. వచ్చే ఏడాది ఆ సినిమా రిలీజ్ కానుంది. అయితే బాలీవుడ్ లో మాత్రం అమ్మడు ఫుల్ బిజీగా ఉన్నారని చెప్పాలి. ఇప్పటికే కార్తీక్ ఆర్యన్ తో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తున్న ఆ మూవీ షూటింగ్ జరుగుతోంది. అదే సమయంలో రీసెంట్ గా మరో సినిమాలో నటించేందుకు ఛాన్స్ అందుకున్నట్లు తెలుస్తోంది. చూమంతర్ అనే ఫాంటసీ రొమాంటిక్ డ్రామాలో హీరోయిన్ గా సెలెక్ట్ అయినట్టు సమాచారం. అనన్య పాండే తప్పుకోవడంతో శ్రీలీలకు అవకాశం వచ్చినట్లు వినికిడి. అలా బాలీవుడ్ లో మాత్రం శ్రీలీల బిజీ బిజీగా గడుపుతోంది. టాలీవుడ్ లో అవకాశాల కోసం చూస్తోంది.

## సూర్య విషయంలో వెంకీ దూకుడు..!

: కోలీవుడ్ స్టార్ సూర్య తెలుగు డైరెక్టర్ తో సినిమా చేయాలని చాలా ఏళ్లుగా ప్రయత్నిస్తున్నారు. ఐతే త్రివిక్రమ్, బోయపాటి లాంటి డైరెక్టర్స్ తో సూర్య చేయాలని ప్రయత్నించారు. అంతెందుకు మగధీర సినిమా కోసం రాజమౌళి ముందు సూర్యతో చేయాలని అనుకోగా ఆయన అప్పుడు కాదన్నాడు. ఆ తర్వాత చాలాసార్లు ఆ సినిమా చేయనందుకు సూర్య బాధపడ్డాడు. ఫైనల్ గా సూర్య తెలుగు టాలెంటెడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరితో కలిసి సినిమా చేస్తున్నాడు. సూర్యతో మరో డిఫరెంట్ సినిమాతో.. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా మే నెలల్లో మొదలైంది. సార్, లక్కీ భాస్కర్ సినిమాలతో తన టాలెంట్ చూపించిన వెంకీ అట్లూరి ఈసారి సూర్యతో మరో డిఫరెంట్ సినిమాతో రాబోతున్నారని తెలుస్తుంది. ఈ సినిమాలో సూర్య సరసన మమితా బైజు హీరోయిన్ గా నటిస్తుంది. మే లో సెట్స్ మీదకు వెళ్లిన ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకున్నారని తెలుస్తుంది. సూర్య 46 షూటింగ్ పూర్తైందని చిత్ర యూనిట్ ప్రకటించింది. వెంకీ అట్లూరి కేవలం ఆరు నెలల్లోనే షూటింగ్ పూర్తి చేశాడు. సినిమాను 2026 సమ్మర్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారని తెలుస్తుంది. సూర్య తెలుగు, తమిళ్ భాషల్లో బైలింగ్వల్ మూవీగా ఇది చేస్తున్నారు. లక్కీ భాస్కర్ హిట్ తో వెంకీ సినిమాల మీద హైప్ పెరిగింది. అంతేకాదు సూర్యతో వెంకీ అనగానే మూవీపై ఇన్ స్టంట్ బజ్ క్రియేట్ అయ్యింది. లక్కీ భాస్కర్ తరహాలోనే వెంకీ అట్లూరి.. కొన్నాళు గా కమర్షియల్ సక్సెస్ కోసం ఈగర్ గా ఎదురుచూస్తున్నాడు సూర్య. కంగువ, రెట్రో లాంటి సినిమాలు చేసినా కూడా అవి సాటిస్ఫై చేయలేదు.



ప్రస్తుతం సూర్య చేసిన కరుప్పు సినిమా రిలీజ్ కు రెడీగా ఉంది. నెక్స్ట్ వెంకీ అట్లూరి సినిమా కూడా సూపర్ హైప్ తో రాబోతుంది. ఈ రెండు సినిమాలతో ఫ్యాన్స్ కి ఫీస్ట్ అందించాలని చూస్తున్నారు సూర్య. సార్, లక్కీ భాస్కర్ తరహాలోనే వెంకీ అట్లూరి సూర్యతో చేస్తున్న సినిమాకు కూడా పీరియాడికల్ బ్యాక్ డ్రాప్ ని వాడుకుంటున్నాడని తెలుస్తుంది. సూర్యలోని వర్సటాలిటీని ఈ సినిమా కోసం ఫుల్లుగా వాడేస్తున్నారని తెలుస్తుంది. వెంకీ మీద సూర్య కూడా పూర్తి నమ్మకం ఉంచి పనిచేస్తున్నారు. ఐతే సినిమాను అనుకున్నది అనుకున్నట్టుగా పూర్తి చేయడంలో వెంకీ సక్సెస్ అయ్యాడు. 6 నెలల్లో స్టార్ సినిమా పూర్తి చేయడం వల్ల నిర్మాతలకు కూడా బడ్జెట్ విషయంలో కోపరేట్ చెసినట్టు అవుతుంది. వెంకీ చేస్తున్న ఈ అటెంప్ట్ కు ఆడియన్స్ నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో చూడాలి.



## సంక్రాంతి చిత్రాలు.. 'అఖండ 2' తీర్పు వచ్చాక నిర్ణయమా?

సంక్రాంతి వచ్చిందే తుమ్మెదా.. అన్నట్లు సంక్రాంతి వస్తుందే తుమ్మెదా అంటూ పండగకు అంతా సిద్ధమవుతున్నారు. ఫెస్టివల్ ను జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటూనే.. ఏ సినిమా ఎప్పుడు చూడాలనేది ఇప్పటికే ప్లాన్ వేసుకుంటున్నారు. ఎందుకంటే ఆ సీజన్ లో కచ్చితంగా మూవీలు చూడాలని అంతా ఫిక్స్ అయిపోయి ఉంటారు. అయితే ఈసారి సంక్రాంతికి బాక్సాఫీస్ వద్ద గట్టి పోటీ ఉండనున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఎందుకంటే ఏకంగా ఏడు సినిమాలు రిలీజ్ కు సిద్ధమవుతున్నాయి. అందులో ఐదు స్ట్రయిట్ తెలుగు చిత్రాలు కాగా.. రెండు డబ్బింగ్ వెర్షన్లు. ఏడు చిత్రాలు ఒకటే సీజన్ లో అది కూడా సంక్రాంతికి రిలీజ్ కావడమంటే మామూలు విషయం కాదు. అనేక సమస్యలు కచ్చితంగా వస్తాయి. ముఖ్యంగా థియేటర్స్ విషయంలో ఇబ్బంది ఉంటుంది. దానికి తోడు ఒక నాలుగు సినిమాలు అంటే దాదాపు టైమ్ ను అడ్జెస్ట్ చేసుకుని ఆడియన్స్ చూస్తారు. కానీ ఏడు సినిమాలు అంటే అన్నింటికీ కచ్చితంగా న్యాయం చేయలేరు. కానీ ఏ సినిమా కూడా డ్రాప్ అయినట్లు కనిపించడం లేదు. ఇదంతా ఒకెత్తు అయితే.. తెలంగాణలో ప్రీమియర్ షోలు, టికెట్ రేట్ల పెంపు కోసం అనుమతులు ఇస్తారో లేదో అన్నది ఇప్పుడు కీలక అంశంగా మారింది. ఎందుకంటే ఇటీవల ఆ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇకపై బెనిఫిట్ షోలు, టికెట్ పెంపు ఉండవని, తమకు ఎవరూ రిక్వెస్ట్ ఆ విషయంలో చేయొద్దని చెప్పారు. ఆ తర్వాత సంక్రాంతి నిర్మాతలేమో ఇటీవల ప్రభుత్వానికి రిక్వెస్ట్ చేస్తామని చెప్పారు. అప్పుడు ప్రభుత్వం చెప్పే దాని బట్టి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. సంక్రాంతి విషయంలో మినహాయింపు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకవేళ అనుమతులు ఇచ్చాక.. కోర్టు నుంచి అడ్డంకులు ఎదురైనా దానికి కూడా ప్రత్యామ్నాయంగా సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. అదే సమయంలో అఖండ 2 తాండవం మూవీ టికెట్ రేట్స్ హైక్స్ వ్యవహారం ఇప్పుడు హైకోర్టులో నడుస్తున్న సంగతి తెలిసిందే. మరో 10 రోజుల్లో హైకోర్టు తీర్పు ఇవ్వనుంది. దీంతో అప్పుడు దాని బట్టి నిర్ణయం తీసుకోవచ్చనే ఆలోచనలో సంక్రాంతి చిత్రాల నిర్మాతలు ఉన్నారని సమాచారం. ఏదేమైనా తెలంగాణలో రేట్ల హైక్స్ విషయంలో ఇంకా ఎలాంటి క్లారిటీ లేకపోవడంతో నిర్మాతలు ఫుల్ కన్ఫ్యూజ్ లో ఉన్నారనే చెప్పాలి.



Edited, Printed, Published and Owned by KASHAPAGA SAHITYA, and Printed at THANMAYEE PRINTERS, D.No. 17-2-539,Shop No.7&8,Saidabad,Hyderabad,Telangana and Published at: H.No. 18-7-731, Gowlipura, Chatrinaka, Hyderabad-500053, Telangana.Editor: KASHAPAGA SAHITYA. “RNI No.TELTEL/2015/64243. Cell:7671859219 E-mail Id: iyyalatelangana@gmail.com